# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 12

శనివారం, 14 సెప్టెంబర్, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## యువకుల బ్యాంకు ఖాతాల్లో రూ.కోటి నగదు.. అరెస్టు చేసిన ఈడీ

**పళ్లిపట్టు:** పేద యువకుల బ్యాంకు ఖాతాల్లో రూ.3 కోట్ల నగదు లావాదేవీలు జరిగిన కేసులో నలుగురు యువకులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) అరెస్టు చేసింది. తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు సమీపం కుమారాజీపేటకి చెందిన తమిళరసన్, అరవిందన్, ప్రకాష్ షోళింగర్‌లోని టైర్ల తయారీ పరిశ్రమలో పని చేస్తూ నెల కిందట మానేశారు. వారి బ్యాంకు ఖాతాల్లో సుమారు రూ.3 కోట్లు ఆన్‌లైన్ నగదు లావాదేవీలు జరిగినట్లు ఈడీకి సమాచారం అందింది. అధికారులు గురువారం సాయంత్రం యువకుల ఇళ్లలో సోదాలు చేపట్టారు. అనంతరం తమిళరసన్, అరవిందన్, ప్రకాష్, అజిత్‌ను అరెస్టు చేసి బెంగళూరు తీసుకెళ్లారు. ముగ్గురు యువకులు ఉద్యోగం కోసం చెన్నైలోని అజ్మల్ అనే వ్యక్తిని కలిసినట్లు, అతని ద్వారా కొత్తగా బ్యాంకు ఖాతాలు ప్రారంభించి, తలా రూ. కోటి చొప్పున రూ.3 కోట్లు జమ చేసినట్లు తెలిసింది. అజ్మల్‌పై ఇదివరకే రూ.8 కోట్లు హవాలా నగదు మోసం కేసు ఆంధ్రప్రదేశ్ చీరాల పోలీస్‌స్టేషన్‌లో ఉంది.

# నష్టం రూ.10,320 కోట్లు

## వర్షాలు, వరదలపై కేంద్ర బృందానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక

### దెబ్బతిన్న వేలాది ఇళ్లు.. లక్షలాది ఎకరాల్లో పంట మునక..

**చెరువులు పొంగడం... రోడ్లు, కల్వర్టులు కొట్టుకుపోవటంతో అంచనాలకు మించి నష్టం**

**ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులు రూ.1,350 కోట్లలో రూపాయి కూడా వాడుకోలేని పరిస్థితి**

**విపత్తు నిధుల వినియోగంలో కఠిననిబంధనలు సడలించాలని విజ్ఞప్తి**

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తద్వారా వెల్లువెత్తిన వరదలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసిన దానికంటే రెట్టింపు నష్టం జరిగి నట్లు తేలింది. వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాల్లో రెండురోజుల పాటు పర్యటించి వచ్చిన కేంద్ర ఉన్నతాధికారుల బృందం.. శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి ఈ సమావేశంలో పాల్గొన్నారు. రూ.5,438 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేయగా.. శుక్రవారం కేంద్ర బృందానికి ఇచ్చిన నివేదికలో రూ.10,320 కోట్ల నష్టం వాటిల్లినట్లు సీఎం తెలిపారు. ఈ మేరకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ఎలాంటి షరతులు లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. విపత్తు నిధుల వినియోగం విషయంలో అమలు చేస్తున్న కఠినమైన


నిబంధనలు సడలించాలని విజ్ఞప్తి చేశారు.

**ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులు వాడలేని పరిస్థితి..**

తెలంగాణ రాష్ట్రం మొత్తం మునిగిపోయిన పరిస్థితుల్లో సైతం ప్రస్తుత నిబంధనల ప్రకారం ఎస్‌డీఆర్‌ఎఫ్ కింద అందుబాటులో ఉన్న రూ.1,350 కోట్లలో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే పరిస్థితి లేదని సీఎం రేవంత్.. కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఒక కిలోమీటర్ రోడ్డు దెబ్బతింటే కేవలం

## 50 వేల చెట్లు నేలమట్టం

మేడారం అటవీ ప్రాంతంలో ఇటీవల దాదాపు 50 వేల ఎకరాల్లో చెట్లు నేలమట్టమైన ఉదంతం సమావేశంలో చర్చకు వచ్చింది. ఇది అటవీ ప్రాంతంలో సంభవించడంతో ఎలాంటి ముప్పు వాటిల్లలేదని, మైదాన ప్రాంతంలో జరిగితే భారీ నష్టం జరిగేదని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఇప్పటివరకు ఇలాంటి సంఘటన జరిగినట్లు తమ దృష్టికి రాలేదని కేంద్ర బృందం వ్యాఖ్యానించింది. అందుకే కేంద్రం నుంచి నిపుణుల బృందాన్ని పంపించి శాస్త్రీయంగా అధ్యయనం చేయించాలని సీఎం కోరారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా పరిశీలించాలని సూచించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్డీఎంఏ) సలహాదారు కల్నల్ కేపీ సింగ్ సారథ్యంలోని కేంద్ర బృందంలో అధికారులు ఉన్నారు.

## ఇక రాజీపడే ప్రసక్తే లేదు.. ఆ విషయంలో తెలంగాణ డీజీపీ సీరియస్



# అన్ని వర్గాల సంతృప్తి మా లక్ష్యం

## బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్



**వాయిస్ టుడే, హైదరాబాద్:** కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ చైర్మన్‌గా బీసీ సంక్షేమ కమిషన్ ఏర్పాటైంది. బీసీ వర్గాల సాధికారతపై దృష్టి సారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. బీసీ కమిషన్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత జి. నిరంజన్ చైర్మన్‌గా, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. బీసీ కమిషన్ సభ్యులుగా రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి ఉంటారు. జనాభాలో వెనుకబడిన తరగతుల వర్గాల శాతాన్ని లెక్కించిన తర్వాత స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు నిర్ణయించేందుకు కమిషన్‌ను ఏర్పాటు చేశారు.. శుక్రవారం జారీ చేసిన వేర్వేరు ఉత్తర్వుల్లో, నియామకానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులను సంబంధిత శాఖలు విడివిడిగా జారీ చేయనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ బీసీలకు సామాజిక న్యాయం సాధించేందుకు ఇది ముందడుగు అని, సామాజిక గణన చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అభివర్ణించారు. అంకితభావంతో పనిచేసేవారికి కాంగ్రెస్ తగిన గుర్తింపును ఇస్తుందని, అందుకు నిరంజన్ ఉదాహరణ అన్నారు. జాతీయస్థాయిలో కులగణనకు రాహుల్ గాంధీ సానుకూలత వ్యక్తం చేశారన్నారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ వెన్నుదన్నుగా నిలుస్తుందని, పీసీసీ అధ్యక్ష పదవి కూడా బీసీలకు ఇచ్చిందన్న విషయాన్ని ప్రస్తావించారు. కాంగ్రెస్ ఓబీసీలకు సముచిత స్థానం ఇస్తుందని, పదవులతో పాటు పథకాల్లో కూడా వారికి పెద్దపీట వేస్తుందన్నారు.

కులగణన నేపథ్యంలో.. పంచాయతీ ఎన్నికలకు ముందే బీసీ కులగణన చేపట్టాలని సర్కార్ నిర్ణయించడంతో బీసీ

**వాయిస్ టుడే INTERVIEW**

కమిషన్ కు కొత్త చైర్మన్, సభ్యుల నియామకం కీలకంగా మారింది. బీసీ కమిషన్ ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ.. కేవలం బీసీ కులగణన చేస్తేనే సమస్య పరిష్కారం కాదు.. అన్ని కులాల గణన చేస్తేనే పరిష్కారం అవుతుంది. ఇప్పటి నుండే బీసీ కులాల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లపుడు సిద్ధమే అని అన్నారు.. నాన్-పొలిటికల్ గా సమస్య ఎలా తేల్చుకోవాలి అని ప్రయత్నాలు చేస్తాను.. ప్రభుత్వం సహకరిస్తుంది అని ఆశిస్తున్నాము అలానే త్వరగా బీసీ కమిషన్ కి కావాల్సిన సమాచారాన్ని ప్రభుత్వం నుండి పొందే ప్రయత్నం చేస్తాము. సమాజంలో అన్ని వర్గాలు సంతృప్తి అయేలాగా చూస్తాం అన్నారు. కుల గణన అనేది క్షేత్ర స్థాయిలో చేయాలి ఒక్కరోజులో చేసే పని కాదు. కానీ గత ప్రభుత్వము కుల గణన చేసి ఏం లాభం..? ఎట్లా ఉన్నదో అట్లనే ఉన్నది. 55 సంవత్సరాల నుండి సామాజిక కార్యకర్త గా నిబద్ధత తో పని చేశాను కాబట్టే పార్టీ బీసీ కమిషన్ ఇచ్చింది అని చెప్పుకొచ్చారు. చిత్తశుద్ధితో బీసీ కుల గణన చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ హామీ - కీలక అంశాలివే

- స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 22 నుంచి 42 శాతానికి పెంపు. కాంట్రాక్టుల కేటాయింపుల్లో కూడా రిజర్వేషన్లు కేటాయింపు.
- జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు
- బీసీ సంక్షేమానికి ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయింపు.
- ప్రతి మండలంలో బీసీలకు ప్రత్యేక గురుకులాలు.
- జిల్లా కేంద్రాల్లో బీసీలకు ప్రత్యేక భవనాల నిర్మాణాలు.
- బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తిగా ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపు.
- ముదిరాజ్ లను బీసీ డీ నుంచి బీసీ A లోకి మార్చటం
- మత్స్య అభివృద్ధికి ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు.
- మద్యం షాపుల కేటాయింపుల్లో గౌడ్లకు రిజర్వేషన్లు 15 నుంచి 25 శాతానికి పెంపు.
- జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు

- మిగతా 2వ పేజీలో

# ఎమర్జెన్సీకన్నా దారుణం

- ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా నేతల అరెస్టులు అన్యాయం: హరీశ్‌రావు
- అరికెపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి మరీ కౌశిక్‌రెడ్డిపై దాడి చేయించారు
- సీఎం బజారు భాష వల్లే రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం.. మీడియా లీకులు, చిట్‌చాట్‌లతో శాంతిభద్రతలు సాధ్యం కావు
- ఫిర్యాదు చేయడానికి వెళ్తే అరెస్టు చేసి అటవీ ప్రాంతాల్లో తిప్పారని మండిపాటు



**హైదరాబాద్:** రాష్ట్రంలో ఎమర్జెన్సీ కన్నా దారుణ పరిస్థితులు నెలకొన్నాయని.. సీఎం రేవంత్ చేస్తున్న రాజకీయ డ్రామాలతో రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు బీఆర్ఎస్ నేతల అరెస్టులు దుర్మార్గమని విమర్శించారు. బీఆర్ఎస్‌పై, కేసీఆర్‌పై ఉన్న కక్షను తెలంగాణ మీద చూపుతున్నారని.. నంబర్ వన్‌గా ఉన్న రాష్ట్రాన్ని నియంతృత్వ పోకడలతో నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ వైఖరి వల్ల రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. గురువారం కోకాపేటలోని తన నివాసంలో ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, పార్టీ నేతలు దేవీప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులతో కలిసి - మిగతా 2వ పేజీలో

# నోటీసులు ఇవ్వకుండా చర్యలా?

**ఇతర శాఖల అనుమతులను పట్టించుకోరా?**

**హైడ్రా తీరుపై హైకోర్టు వ్యాఖ్యలు**

**జీవో 99 జారీపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశం**

**హైదరాబాద్:** ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చెరువుల్లో అక్రమ నిర్మాణాల పేరుతో కూల్చివేతలు చేపడుతున్న హైడ్రా తీరుపై శుక్రవారం హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇతర ప్రభుత్వ శాఖలు అనుమతులు ఇచ్చాక నిర్మించుకున్నవాటిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, వివరణ తీసుకోకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించింది. కోర్టుల్లో ఒకటి చెబుతూ బయట మరోలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించింది. జీవో 99 చట్ట పరిధిపై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేస్తూ తెచ్చిన ఆ జీవో చట్టబద్ధతను సవాలు చేస్తూ హైదరాబాద్ నానక్‌రాంగూడకు చెందిన డి.లక్ష్మి పిటిషన్ దాఖలు చేశారు. దానిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లోని సర్వే నం.119/21, 199/22లలో 19.27 ఎకరాల్లో హైడ్రా జోక్యం - మిగతా 2వ పేజీలో



# తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్‌లు

**హైదరాబాద్-నాగ్‌పుర్, విశాఖపట్నం- దుర్గ్ మధ్య కొత్త రైళ్లు**

**16న ప్రధాని ప్రారంభిస్తారు: కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల ప్రజలకు కొత్తగా రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. వీటిని ఈనెల 16న అహ్మదాబాద్ నుంచి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. రెండు రైళ్లలో ఒకటి తెలంగాణలోని హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పుర్ మధ్య.. మరోటి ఏపీలోని విశాఖపట్నం నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ మధ్య రాకపోకలు సాగించనున్నాయి. ఈ మేరకు కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఇవి తెలుగు ప్రజలకు నరేంద్రమోదీ అందించిన వినాయక నవరాత్రుల కానుక అని పేర్కొన్నారు. దేశంలో దిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధిక(తాజా రైలుతో కలిపి 5) వందేభారత్ రైళ్లు అనుసంధానం అయ్యాయన్నారు. హైదరాబాద్ నగరానికి మరో వందేభారత్ కేటాయించినందుకు ప్రధానికి కేంద్ర మంత్రి ధన్యవాదాలు తెలిపారు. 16న నాగ్‌పుర్ నుంచి ప్రారంభమయ్యే రైలుకు స్వాగతం పలికేందుకు సికింద్రాబాద్ స్టేషన్‌కు రావాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ని ఆహ్వానించినట్లు పేర్కొన్నారు.

**578 కి.మీ... 7.20 గంటల్లో సికింద్రాబాద్-నాగ్‌పుర్**

ఉ. 5 గంటలకు నాగ్‌పుర్‌లో బయల్దేరే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 12.15కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరిగి సికింద్రాబాద్‌లో మధ్యాహ్నం 1 గంటకు బయల్దేరి అదేరోజు రాత్రి 8.20కి నాగ్‌పుర్ చేరుకోనుంది. 578 కి.మీ. దూరాన్ని 7.20 గంటల్లో చేరుకుంటుంది. మహారాష్ట్రలోని సేవాగ్రామ్, చంద్రాపూర్, బల్లార్ష.. తెలంగాణలోని రామగుండం, - మిగతా 2వ పేజీలో




వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
శనివారం, 14 సెప్టెంబర్, 2024

# అన్ని వర్గాల సంతృప్తి మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

- తెలంగాణ మున్నూరు కాపు రిజర్వేషన్ ఏర్పాటు.
- పద్మశాలల పవర్ లూమ్స్ పరికరాలపై 90 శాతం సబ్సిడీ.
- విశ్వకర్మలకు 90 శాతం సబ్సిడితో టూల్ కిట్లు.
- 50 కోట్లతో అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్య భవన్‌లు నిర్మిస్తామని, జిల్లా బీసీ సంక్షేమ కార్యాలయాన్ని ఈ భవన్‌లలో ఏర్పాటు చేస్తామని డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. BC యువత చిన్న వ్యాపారాలను స్థాపించడానికి మరియు ఉన్నత విద్యను పొందేందుకు 10 లక్షల వరకు వడ్డీ రహిత మరియు తాకట్టు లేని రుణాలను పొందవచ్చు. ప్రతి మండలంలో 50 దుకాణాలతో కూడిన షాపింగ్ కాంప్లెక్స్ "వృతి బజార్లు"గా బార్బర్లు, వడ్రంగులు, చాకలివారు, కమ్మరులు మరియు స్వర్ణకారులు వంటి చేతివృత్తుల వారికి ఉచిత దుకాణ స్థలాన్ని అందించడానికి డిక్లరేషన్‌లో భాగం. హస్తకళా వృత్తిలో నిమగ్నమైన అన్ని వర్గాలకు వృద్ధాప్య పెన్షన్ అర్హత వయస్సును ప్రస్తుత 57 నుండి 50 సంవత్సరాలకు తగ్గించడం" అని కూడా కాంగ్రెస్ వాగ్దానం చేసింది. ప్రస్తుతం, కల్లు కుట్టేవారు మరియు నేత కార్మికులకు మాత్రమే అర్హత వయస్సు 50 సంవత్సరాలు.. ముదిరాజ్ కమ్యూనిటీ మరియు ఇతర సంబంధిత కులాలు 'ముత్రాసి మరియు తెనుగొల్లు' రిజర్వేషన్ కేటగిరీలో BC-D నుండి BC-Aకి మార్చబడుతుంది, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు (GO) పునరుద్ధరణ.ముదిరాజ్ సంఘం జనాభాలో 11% మంది ఉన్నారు. తెలంగాణ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు కూడా ఏర్పాటు కానుంది అని హామీ ఇచ్చారు.

# ఎమర్జెన్సీకన్నా దారుణం

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. "శాంతి భద్రతలను అదుపు చేయకుండా హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ మాట్లాడటం సిగ్గుచేటు. రేవంత్, డీజీపీ ఎమ్మెల్యే గాంధీకి బందోబస్తు ఇచ్చి ఎమ్మెల్యే కౌశిక్ నివాసంపై దాడులు చేయించారు. కౌశిక్ నివాసంపై దాడి చేసింది గాంధీ కాదు సీఎం రేవంత్. బీఆర్ఎస్ నేతలను గృహ నిర్బంధం చేసిన పోలీసులు గాంధీని ఎందుకు నిర్బంధించలేదు?"అని ప్రశ్నించారు. హత్యాయత్నం చేసిన అరికెపూడి, ఆయన అనుచరులను బందోబస్తు మధ్య ఇంటికి పంపి.. తమను మాత్రం అరెస్టు చేసి అర్ధరాత్రి అటవీ ప్రాంతాల్లో తిప్పారని విమర్శించారు.

**భాషను మార్చుకోకుండా నీతులా?**

సీఎం రేవంత్ తన అసభ్య, సంస్కారహీనమైన భాషను మార్చుకోకుండా యూట్యూబ్ చానళ్లకు నీతులు చెబుతున్నారని.. తొమ్మిది నెలలుగా పాలనపై కాకుండా పైసలపై దృష్టి పెట్టడంతో శాంతి భద్రతలు పాతాళానికి పడిపోయాయని హరీశ్‌రావు ఆరోపించారు. "మీడియాకు లీకులు, చిట్‌చాట్‌లతో శాంతి భద్రతలు అదుపులోకి రావు. సీఎం వాడుతున్న బజారు భాషతో రాష్ట్రంలో విద్వేషాలు చెలరేగి ప్రశాంతత మంటగలుస్తోంది. పార్టీ ఫిరాయింపులపై సీఎం ఢిల్లీలో ఒకలా, గల్లీలో మరోలా మాట్లాడుతున్నారు. పీఏసీ చైర్మన్ నియామకంలో రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం. డీజీపీ రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడటం దారుణం" అని విమర్శించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపు, పీఏసీ చైర్మన్ నియామకాన్ని వ్యక్తుల మధ్య కొట్లాటగా చిత్రీకరించి పక్కదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

# నేను మాట్లాడింది తప్పే..: అరికెపూడి



**హైదరాబాద్:** కౌశిక్ రెడ్డికి, తనకు మధ్య జరిగిన సంవాదం ద్వారా ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు జరిగాయని శేర్‌లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. తాజా పరిణామాల అనంతరం.. శుక్రవారం తన నివాసంలో మీడియాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రాంతీయ విబేధాలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని నాశనం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కౌశిక్‌రెడ్డిని ఎవరు ప్రోత్సహించారు?. నన్ను నాలుగైదుసార్లు రెచ్చగొట్టేలా మాట్లాడాడు. అసలు ప్రభుత్వాన్ని డిస్టర్బ్ చేసే పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలి. .. నేను మాట్లాడింది తప్పే.. కానీ రెచ్చగొట్టడం వల్లే అలా మాట్లాడాల్సి వచ్చింది. మహిళలను కూడా కించపరిచేలా మాట్లాడారు. హరీష్ నన్ను భాష మార్చుకోవాలని సూచించారు. కానీ, ఉన్నతమైన ఐఏఎస్, ఐపీఎస్‌లపై హరీష్ ఎలాంటి భాష వాడారో మనం చూడలేదా? అని అరికెపూడి గాంధీ ప్రశ్నించారు.

# దానం నాగేందర్‌కు గోకుడు ఎక్కువ



**హైదరాబాద్:** హైకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఫిరాయింపుదారులను 4 వారాల్లో డిస్‌క్వాలిఫై చేయాలన్నారు. 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని అన్నారు. అరికెపూడి గాంధీ తన సంగతి చూస్తామంటున్నారని.. తెలంగాణ కోసం నేను చావ డానికైనా సిద్ధమని తెలిపారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ఇబ్బందులు పెడుతు న్నారన్న కౌశిక్ రెడ్డి.. తెలంగాణ ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలను, మాజీ మంత్రు లను హౌస్ అరెస్టులు చేశారన్నారు కౌశిక్ రెడ్డి. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్దామని తాను,ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు బయలుదేరగా.. హౌస్ అరెస్ట్ చేశారని చెప్పారు. తన ఇంటిపై దాడికి పోలీసులు ఎందుకు అనుమతి ఇచ్చారని ప్రశ్నిం చారు. సీఎం రేవంత్ రెడ్డి తన ఇంటిపై దాడి చేయాలని చెప్పారని ఆరోపించారు. తనపై హత్యాయత్నం చేశారని చెప్పారు. తెలంగాణలో ఎమ్మెల్యేకు రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించిన కౌశిక్ రెడ్డి.. తానుచేసిన తప్పు ఏంటని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. అరికెపూడి గాంధీ భాషను శేరిలింగంపల్లి ప్రజలు గమనించాలి. స్వయంగా అరికెపూడి గాంధీ నేను బిఆర్ఎస్ ఎమ్మెల్యే అని చెప్తున్నారు. అరికేపూడి గాంధీ భాషను సమాజం అంగీకరిస్తుందా? నేను ఉండేదే విల్లాలో మొత్తం 69 కుటుంబాలు ఉంటాయి. అదే విల్లాలో ఏపీ మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు ఉంటారు. నేను వ్యక్తిగతంగా అరికెపూడి గాంధీని అన్నాను. ఆంధ్రా వాళ్ళు అంటే మాకు గౌరవం ఉంది. చిల్లర రాజకీయాల కోసం ఆంధ్రా,తెలంగాణ అంటూ రెచ్చగొడుతున్నారు. హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి ప్రజలను భయపెడుతున్నారు. రేవంత్ రెడ్డి కుట్రతో హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు డైరెక్షన్‌లో హైదరాబాద్ అభివృద్ధిని అమరావతికి తరలిస్తున్నారు. రేవంత్ రెడ్డి కౌశిక్ రెడ్డి స్థాయికి దిగిపోయారు. రేవంత్ రెడ్డికి ఇక నుంచి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అవసరం లేదు. కౌశిక్ రెడ్డి రేవంత్ రెడ్డితో కాంప్రమైజ్ కావడానికి సిద్ధంగా లేదు. దానం నాగేందర్‌కు గోకుడు ఎక్కువ ఉంది. దానం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి. మా పార్టీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్తే అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. దానం నాగేందర్‌కు అనుమతించి తమను అడ్డుకోవడం ఏంటని నిలదీశారు. ఇది ప్రజా పాలన కాదని, కంచెల పాలన అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు శంభీపూర్ రాజు ఇంట్లో గృహనిర్బంధం చేశారు.

# చెరువులను చెరబడితే జైలుకే..

(మొదటి పేజీ తరువాయి)

లక్ష రూపాయలు ఖర్చు చేయాలనే నిబంధన పెట్టారని, దీనితో తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టే పరిస్థితి లేదని చెప్పారు. రాష్ట్రంలో జరిగిన నష్టంతో పాటు ఇక్కడ అమల్లో ఉన్న ఎస్ఎస్ఆర్ (స్టాండర్డ్ షెడ్యూల్ రేట్) వివరాలను కూడా కేంద్రానికి నివేదిస్తామని, వాటిని పరిశీలించి విపత్తు సాయం అందించాలని కోరారు. వివిధ శాఖల నుంచి అందిన సమగ్ర అంచనాల ప్రకారం రూ.10,320 కోట్ల నష్టం వాటిల్లిందని, ఇంకా పూర్తి వివరాలు రావాల్సి ఉందని తెలిపారు. తనతో పాటు మంత్రులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించటంతో ప్రాణనష్టం భారీగా తగ్గిందని చెప్పారు. వేలాది ఇళ్లు దెబ్బతిన్నాయని, లక్షలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని వెల్లడించారు. పంట పొలాల్లో బండరాళ్లు, కంకర, మట్టి మేటలు వేయటంతో రైతులు కోలుకోలేనంతగా నష్టపోయారని చెప్పారు. చాలాచోట్ల రహదారులు, రోడ్లు, కల్వర్టులు, చెరువులు కొట్టుకు పోవటంతో నష్టం ప్రాథమిక అంచనాలను మించిపోయిందని వివరించారు.

**మున్నేరు సమస్యకు రిటైనింగ్ వాలే పరిష్కారం**

ఖమ్మం నగరానికి మున్నేరు వాగుతో ఉన్న వరద ముప్పును నివారించాలంటే రిటైనింగ్ వాల్ నిర్మాణం ఒక్కటే శాశ్వత పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కేంద్రం తగినన్ని నిధులు కేటాయించేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను భరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. రాకాసి తండా, సత్యనారాయణ తండాతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న తండాల ప్రజలకు సమీపంలోని సురక్షిత ప్రాంతాల్లో ఇళ్లు కేటాయిస్తామని చెప్పారు. ఈ మేరకు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సాయం అందించాలని కోరారు.

**నివారణపై ఎక్కువగా దృష్టి పెట్టాలి**

వరదలు, ప్రకృతి విపత్తులు సంభవించిన తర్వాత ఆదుకోవటం కంటే, నివారించే చర్యలపై ఎక్కువగా దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందని ముఖ్యమంత్రి అన్నారు. వర్షపాతం, వడగాడ్పుల వంటి వాతావరణ, పర్యావరణానికి సంబంధించిన విపత్తులపై వీలైనంత ముందుగా హెచ్చరికలు జారీ చేసేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. విపత్తు పరిస్థితుల్లో తక్షణం స్పందించేలా వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేసే పోలీసు బెటాలియన్లను ఉపయోగించుకుంటామంటూ ముఖ్యమంత్రి తన ఆలోచనలను కేంద్ర బృందంతో పంచుకున్నారు. ప్రతి బెటాలియన్‌లో ఎంపిక చేసిన వంద మందికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తామని చెప్పారు. వారికి అవసరమైన పరికరాలు, శిక్షణ, నైపుణ్యం విషయంలో ఎన్డీఆర్ఎఫ్ సాయం కోరుతున్నామని తెలిపారు.

**నష్టం అంచనాలు ఇలా..**

| విభాగం | అంచనా నష్టం (రూ.కోట్లలో) |
|---|---|
| రహదారులు | 7693.53 |
| సాగునీటి పారుదల | 483.00 |
| పురపాలక శాఖ | 1216.57 |
| తాగునీటి సరఫరా | 331.37 |
| విద్యుత్ శాఖ | 179.88 |
| వ్యవసాయం | 231.13 |
| ఆసుపత్రులు, అంగన్‌వాడీలు | 70.47 |
| మత్స్య శాఖ | 56.41 |
| గృహ నిర్మాణం | 25.30 |
| పశుసంవర్ధక శాఖ | 4.35 |
| పాఠశాల భవనాలు | 27.31 |
| మరణించిన వారికి నష్టపరిహారం | 1.40 |
| మొత్తం | 10,320.72 |

# నోటీసులు ఇవ్వకుండా చర్యలా?

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోకుండా ఆదేశాలి వ్వాలని కోరారు. "వ్యవసాయ పరికరాలు, కూలీల విశ్రాంతి కోసం కట్టిన నిర్మాణాలను ఈనెల 3న హైడ్రా ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఉదయం పోలీసు బలగాలతో వచ్చి కూల్చివేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులున్నప్పటికీ పట్టించుకోలేదు. ప్రభుత్వం పరిపాలనాపరమైన చర్యల్లో భాగంగా జీవో 99 తెచ్చింది. ఇలాంటి ఉత్తర్వులు చట్టాలకు లోబడే ఉండాలి. చట్టాలకు విరుద్ధంగా ఇచ్చే పరిపాలనాపరమైన అధికారాలు చెల్లవు. ఈ జీవో ద్వారా జీహెచ్ఎంసీ అధికారాలను ప్రభుత్వం హైడ్రాకు అప్పగించింది. అది జీహెచ్ఎంసీ చట్టానికి విరుద్ధం. ఒక చట్టం కింద ఏర్పాటైన సంస్థకే అధికారాలుంటాయి. వాటిని బదలాయించాలంటే చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలి. ఏ చట్టం కింద ప్రభుత్వం హైడ్రాకు అపరిమిత అధికారాలను అప్పగించిందో తెలియడంలేదు" అని వివరించారు.

**హైకోర్టుకు కాటసాని భార్య...**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని 9 ఎకరాల వ్యవసాయ భూమిలో ఉన్న షెడ్‌ను, కాంపౌండ్‌ను హైడ్రా కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ వైకాపా మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి భార్య ఉమామహేశ్వరమ్మ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై జస్టిస్ టి.వినోద్‌కుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ... ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయంటూ పట్టా భూమిలో ఉన్న కాంపౌండ్, షెడ్‌లను సెప్టెంబరు 8న హైడ్రా అధికారులు కూల్చివేశారన్నారు. "ఎఫ్‌టీఎల్ పరిధిలో లేవంటూ గతంలో ఇరిగేషన్ అధికారులు నివేదిక ఇచ్చారు. మామిడి, జామ, దానిమ్మ, సీతఫలం వంటి మొక్కలను పెంచుతున్నాం. కాంపౌండ్ నిర్మించుకోవడానికి అనుమతించాలి" అని కోరారు. కాంపౌండ్ నిర్మాణానికి ఆదేశాలిచ్చేందుకు న్యాయమూర్తి నిరాకరించారు. అమీన్‌పూర్ చెరువు ప్రపంచంలోనే మొదటి జీవవైవిధ్యం ఉన్న చెరువుగా పేరొందిందని వ్యాఖ్యానించారు. 1970 నాటి చెరువుకు సంబంధించిన మ్యాప్‌ను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని పురపాలకశాఖ, నీటిపారుదలశాఖ తదితర విభాగాలకు నోటీసులు జారీ చేశారు. విచారణను అక్టోబరు 3వ తేదీకి వాయిదా వేశారు.

# తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్‌లు

(మొదటి పేజీ తరువాయి)

కాజీపేట స్టేషన్లలో రెండు నిమిషాల చొప్పున ఈ రైళ్లు ఆగుతాయి.

**నాగ్‌పూర్–సికింద్రాబాద్ సర్వీసు:** రామగుండం ఉదయం 9.08, కాజీపేట స్టేషన్‌కు 10.04 గంటలకు చేరుకుం టుంది. సికింద్రాబాద్–నాగ్‌పూర్: కాజీపేట మధ్యాహ్నం 2.18, రామగుండం 3.13 గంటలకు చేరుకుంటుంది.

**565 కిమీ..8 గంటల్లో విశాఖపట్నం-దుర్గ్**

విశాఖపట్నం–దుర్గ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మూడు రాష్ట్రాల్లో సేవలు అందించనుంది. దుర్గ్‌లో ఉదయం 5.45కి బయల్దేరే రైలు– రాయ్‌పూర్ 6.08, మహాసముంద్ 6.38, ఖరియార్‌రోడ్ 7.15, కాంతబంజి 8.00, తిత్లాగఢ్ 8.30, కేసింగా 8.45, రాయగడ 10.50, విజయనగరం 12.35, విశాఖపట్నం మధ్యాహ్నం 1.45కి చేరుకుం టుంది. విశాఖపట్నంలో మధ్యాహ్నం 2.50కి బయల్దేరే ఈ రైలు విజయనగరం 3.33కి, దుర్గ్‌కి రాత్రి 10.50కి చేరుకుం టుంది. 565 కి.మీ. దూరాన్ని రైలు 8 గంటల్లో చేరుకోనుంది.

# హరీశ్ నీచ రాజకీయాలతో బీఆర్ఎస్ ఖతం

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలు యెన్నం, చిక్కుడు, మేడిపల్లి ధ్వజం




**హైదరాబాద్:** అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్న బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు హరీశ్‌రావు చేస్తున్న నీచ రాజకీయాలతో ఖతం అవుతుందని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హరీశ్‌రావు.. కౌశిక్‌రెడ్డిని అడ్డం పెట్టుకుని శిఖండి రాజకీయాలకు తెరలేపారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేస్తున్న చిల్లర వ్యవహారాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. శుక్రవారం సీఎల్పీ కార్యాలయంలో అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలసి ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలు దారుణంగా దెబ్బతిన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిపక్ష నేత పత్తా లేకుండా పోయారని విమర్శించారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో తన సోదరి కవితకు బెయిల్ రాగానే కేటీఆర్ అమెరికాకు చెక్కేశారని, ఇక్కడ వరదలతో ప్రజలు కష్టాల్లో ఉంటే ఏమాత్రం సోయి లేకుండా అమెరికాలో ఎంజాయ్ చేయడానికి వెళ్లడం సిగ్గుచేటని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో ఆ కుటుంబం చేసిన క్షుద్ర ఆలోచనలతో ఎంతో మంది యువకులు బలి అయ్యారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఉన్మాదిలా తయారయ్యారని అన్నారు. మహిళల ఆత్మగౌరావన్ని దెబ్బతీసేలా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వైఖరి ఉందని విమర్శించారు. ఆ పార్టీలో ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉంటే కౌశిక్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అరికెప్రూడి గాంధీ బీఆర్ఎస్ సభ్యుడే అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్ల పాలన అంతా కమీషన్ల కోసమే సాగిందని, కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాతో కేసీఆర్ కుటుంబం ఆందోళన చెందుతోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక రాజకీయ డ్రామాలు చేస్తున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. కౌశిక్‌రెడ్డివి పిల్ల చేష్టలని, ఆయన బీఆర్ఎస్ పార్టీ పరువు తీస్తుంటే హరీశ్‌రావు ప్రోత్సహిస్తున్నట్లు ఉందని అన్నారు. గతంలో గవర్నర్ తమిళిసై మీద ఇష్టానుసారంగా మాట్లాడి కౌశిక్‌రెడ్డి మహిళలను అగౌరవపర్చాడన్నారు. కౌశిక్‌రెడ్డి తన ప్రవర్తన మార్చుకోకపోతే బడిత పూజ ఖాయమని హెచ్చరించారు.

# కౌశిక్ వ్యాఖ్యలపై కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి: కోమటి రెడ్డి

**హైదరాబాద్:** ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు.. కేసీఆర్ నైతిక బాధ్యత వహిస్తూ క్షమాపణ చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య మొదలైన సవాళ్ల పర్వం నిన్న తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైంది. చివరికి అరెస్ట్‌లకు దారితీసింది. ఈ తరుణంలో కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేని అని అరికెపూడి గాంధీ చెప్పారు. సచ్చి పోయిన పార్టీని బ్రతికించడం కోసం నాటకాలు అడుతున్నారా? సర్పంచ్‌కి పనికి రాని కౌశిక్ రెడ్డి ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడుతు న్నారు.

# భారీ మోసం.. రూ. 700 కోట్లతో బోర్డు తిప్పేసిన కంపెనీ

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో భారీ మోసం వెలుగుచూసింది. రూ.700 కోట్ల రూపాయలు కాజేసిన ఓ సంస్థ బోర్డు తిప్పేసింది. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అంటూ.. టెక్నాలజీస్ సంస్థ ప్రజల నుంచి పెట్టుబడులు సేకరించింది. అయితే లాభాలు పక్కన పెడితే అసలుకే టోపి పెట్టింది. మొత్తం 700 కోట్ల రూపాయలు దండుకొని చేతులెత్తేసింది. మూడు రాష్ట్రాల్లో 55 వేల మందికి పైగా బాధితులు ఉండగా.. హైదారాబాద్ వ్యాప్తంగా 18 వేల మంది బాధితులు ఈ ఉచ్చులో చిక్కుకున్నారు.

# ఇక రాజీపడే ప్రసక్తే లేదు.. ఆ విషయంలో తెలంగాణ డీజీపీ సీరియస్



**హైదరాబాద్:** రాష్ట్రంలో, హైదరాబాద్ నగరంలో ఇటీవల చోటుచేసుకుంటున్న నిరసనలు, ఆందోళనలు, వాటి కారణంగా తలెత్తిన పరిణామాలపై డీజీపీ జితేందర్ సీరియస్‌గా స్పందించారు. రాజకీయంగా పరస్పర ఆరోపణలు చేసుకోవడం, ఆందోళనల పేరుతో రోడ్డెక్కడం, రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం, ప్రాంతీయ విద్వేషాలకు తావిచ్చేలా స్టేట్‌మెంట్లు ఇవ్వడం, పోలీసు స్టేషన్ల ముందు దర్నాలు, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని బెదిరించే తీరులో వ్యవహరించడం... వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న డీజీపీ... ముగ్గురు పోలీసు కమిషనర్లతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. లా అండ్ ఆర్డర్ నియంత్రణ విషయంలో విఘాతం కలిగించే వ్యక్తులు, శక్తులపై 'జీరో టాలరెన్స్' తరహాలో పోలీసు అధికారులు పనిచేయాలని నొక్కిచెప్పారు. ఉల్లంఘనలకు పాల్పడేవా రిపట్ల కఠినంగా వ్యవహరిస్తూనే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను సహించే ప్రసక్తే లేదని క్లారిటీ ఇచ్చారు. ఒకవైపు గణేశ్ నిమజ్జనానికి విస్తృత స్థాయిలో చేపడుతున్న ఏర్పాట్లు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా దాదాపు పాతిక వేల మంది పోలీసులను నియమించడం, అసాం ఘిక చర్యలకు తావు లేకుండా విజిబుల్ పోలీసింగ్, ఘర్షణలు చోటు చేసుకోకుండా పకడ్బందీ బందోబస్తు చేపడుతున్న సమయంలోనే రాజకీయ నాయకుల నిరసనలు, ఆందోళనతో ప్రజలకు ఇబ్బంది తలెత్తడం, శాంతభద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు ఉత్పన్నం కావడాన్ని ముగ్గురు పోలీసు కమిషనర్లతో డీజీపీ చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17న ప్రజాపాలనా దినోత్సవం నిర్వహిస్తున్నందున, ముఖ్యమంత్రి సహా పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొంటున్నందున చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, కల్పించాల్సిన భద్రతా ఏర్పాట్ల సమయంలో రాజకీయంగా పోటీపోటీ ప్రదర్శనలు, ఆందోళనలు చోటుచేసుకోవడాన్ని డీజీపీ సీరియస్‌గా తీసుకున్నారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకుండా పోలీసు అధికారులు కఠినంగా వ్యవహరిస్తూనే ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వ కార్యక్రమాలకు, గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడడం పోలీసు శాఖ బాధ్యత అని నొక్కిచెప్పారు. హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్2ను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని స్పష్టం చేసిన డీజీపీ... ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని అప్పీల్ చేశారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు చాకలి వెంకటేశం

వాయిస్ టుడే న్యూస్ పటాన్చెరు: పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని నేడు రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు చాకలి వెంకటేశం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట వీరనారి యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తినిగా తన ఆశయాలను గుర్తిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు క్యాబినెట్ మంత్రులు తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు రజకులను గుర్తించు రాష్ట్రంలో ఉన్న ఉమెన్స్ కళాశాలకు చాకలి ఐలమ్మ నామకరణం చేయడం మరియు చాకలి ఐలమ్మ ముని మనుమరాలు రాష్ట్ర మహిళ కార్పొరేషన్ కమిటీ సభ్యులుగా గుర్తించడం, షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ రాష్ట్ర దివ్యాంగుల అధ్యక్షులుగా నియమించడం రజాకార్లను గుర్తించడం ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు ముఖ్యంగా రజకులను ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి మరియు క్యాబినెట్ మంత్రులను ప్రత్యేకంగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు చాకలి వెంకటేశం, సత్యనారాయణ, ఆంజనేయులు, యాదయ్య ,నరసింహులు, కృష్ణ, బాబు, కిషోర్, శ్రీనివాస్, అభిషేక్, వంశీ. గ్రామ రజక నాయకులు తదితరులు పాల్గొన్నారు..





## గణనాథుడికి ఘననాథుడికి ఘనమైన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 13(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలోని డివిజన్ లలో కూకట్ పల్లి, హెచ్చీ రోడ్డు, మూసాపేట్, కెపిహెచ్బి కాలనీ 4వ ఫేస్, 3వ ఫేస్ ఎల్ఐజీ మరియు ఎంఐజీలో వినాయకుడి మండపల కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విఘ్నేశ్వరుడి పూజలు మరియు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ ని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పండుగ సూర్య ,పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమిక్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన సీనియర్ జర్నలిస్టు క్రాంతికుమార్



కూకట్పల్లి, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు, రిపోర్టర్ల పై జరిగే దాడులపై తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సుమారు 2014 నుండి 2023 జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఇండ్ల పంపిణీ , అక్రిడేషన్ విషయంలో జరిగిన అన్యాయాలపై యూట్యూబ్ ఛానల్ పై,అలాగే కొందరు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ అక్రిడేషన్ సంపాదించుకున్నటువంటి వ్యక్తులపై, అలాగే ఒకే ఇంట్లో రెండు మూడు అక్రిడేషన్ కలవారిపై, అనర్హులైనటువంటి యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్లు, జర్నలిస్టులు కానటువంటి కొందరి వ్యక్తులపై అలాగే పర్మిషన్ లేకుండా వివిధ ఛానల్లు నడిపే వ్యక్తులపై,అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క నియోజకవర్గంలో జిల్లా పరిధిలో ఉండే ప్రెస్ క్లబ్లో వివిధ రకాల అంశాలపై తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేయడమైంది. అలాగే వర్కింగ్ జర్నలిస్టులకు అర్హులైనటువంటి వారికి తెలంగాణ గవర్నమెంట్ నుండి అలవెన్సెస్ ఇండ్ల పంపిణీ విషయం పై చర్చించడం జరిగింది. అలాగే జర్నలిస్టుల , మీడియా రిపోర్టర్ల పై జరిగే దాడులు అంశాల గురించి చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఇండియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చెప్పినటువంటి వివిధ అనర్హులైన యూట్యూబ్ ఛానల్ ను, అనర్హులైన రిపోర్టర్లు,జర్నలిస్టులపై రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న అందర్నీ కూడా వెరిఫై చేసి అర్హులైన వారికి న్యాయం చేస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు టి.క్రాంతి కుమార్ , రిపోర్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా డివిజన్ల అభివృద్ధి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్ పటాన్చెరు: జిహెచ్ఎంసి పరిధిలోని డివిజన్లను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్, శిశు మందిర్ కాలనీలలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన రహదారుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలలో రహదారులు, అంతర్గత డ్రైనేజీల నిర్మాణ పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అఫ్జల్, వెంకటేష్, అజ్మత్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సబాధ సాయికుమార్

వాయిస్ టుడే న్యూస్ పటాన్చెరు: పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ జై భవాని యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అన్నదాత ప్రభు గా ప్రముఖ సామాజిక సేవ నేత సాబాద సాయికుమార్ నిర్వహించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఘనంగా సన్మానించిన జై భవాని యువజన సంఘ సభ్యులు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ వార్డు సభ్యులు ప్రభు , మరియు జై భవాని యువజన సంఘ సభ్యులు,వివిధ వినాయక యువజన సంఘ సభ్యులు, భక్తులు,కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు..

# సగర జాతి కోసం అహర్నిశలు శ్రమించిన గిన్నె భీమయ్య సగర సేవలు మరువలేనివి

## తెలంగాణ రాష్ట్ర సగర సంగం నాయకులు హామీ...



శేరిలింగంపల్లిబీ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే) గిన్నె భీమయ్య సగర స్మారకార్థం యాదాద్రిలో నిర్మాణంలో ఉన్న అన్నదాన సత్రంలో చిరస్థాయిగా ఉండే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని సగర సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సగర జాతికి కీర్తిశేషులు గిన్నె భీమయ్య సగర చేసిన సేవలు మరువలేనివని సగర సంగం రాష్ట్ర నాయకులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర నగర్ కాలనీలో ఉన్న సగర సంఘం కార్యాలయంలో ఇటీవల అకాల మరణం చెందిన గిన్నె భీమయ్య సగర సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో హాజరైన సగర సంఘం రాష్ట్ర నాయకులు, సగర భగీరథ ఆత్మ గౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్, యాదాద్రి సగర ఉప్పర అన్నదాన సత్ర సంఘం నాయకులు పాల్గొని భీమయ్య సగర గురించి స్మరించుకున్నారు. మూడు దశాబ్దాలుగా సగర కులానికి అనేక హోదాలలో సేవలందించిన గిన్నె భీమయ్యసగర లేని లోటు సగరులకు తీరనిదని అన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరైన గిన్నె భీమయ్యసగర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోశాధికారిగా శ్రీశైల అన్నదాన సత్రం అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రాంతంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రిలో సగర ఉప్పర అన్నదాన సత్ర నిర్మాణానికి సంకల్పించి వ్యవస్థాపక అధ్యక్షులుగా చేసిన కృషి యావత్తు సగర జాతి మరువలేనిదని అన్నారు. గిన్నె భీమయ్య సగర సగర కులానికి చేసిన సేవలు నేడు సగరకుల నాయకులకు ఆదర్శమని కొనియాడారు. భీమయ్య సగర ఆశయ సాధన కోసం భవిష్యత్తులో సగర కులాన్ని సంఘటిత పరిచి ఉన్నత శిఖరాల వైపు తీసుకుపోయే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయాలని పిలుపునిచ్చారు. గిన్నె భీమయ్య సగర స్మారకార్థం యాదాద్రిలో నిర్మాణంలో ఉన్న అన్నదాన సత్రంలో చిరస్థాయిగా ఉండే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర నాయకులు హామీ ఇచ్చారు. గొప్ప వ్యక్తిత్వంతో పాటు సంఘ సేవలో ముందున్న భీమయ్య సగర నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం ప్రధాన కార్యదర్శి అస్కాని శ్రీనివాస్ సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భీమయ్య సగర కుటుంబ సభ్యులతో పాటు సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర, యాదాద్రి సగర ఉప్పర అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కే పి రాములు సగర, రాష్ట్ర సగర సంఘం ముఖ్య సలహాదారులు ఆర్.బి ఆంజనేయులు సగర, సలహాదారులు రామ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, యువజన సంఘం గ్రేటర్ అధ్యక్షులు సీతారాం సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు కొండయ్య సగర, స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ ఎం రాములు సగర జగద్గిరిగుట్ట ప్రాంతీయ సగర సంగం మరియు మహిళా సంఘం యువజన సంఘం సర్వ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శ్రీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదానం

### అన్నదానం నిర్వహించిన రజనీకాంత్ రెడ్డి, సంధ్య దంపతులు

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 13 బోడుప్పల్ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుద్ధ నగర్ రోడ్ నెంబర్ వన్ చౌరస్తాలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నాడు రజనీకాంత్ రెడ్డి .సంధ్య దంపతులు, వెంకట్ రెడ్డి చిత్రలేఖ, ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో, గణేష్ ఉత్సవ సమితి కమిటీ మెంబర్లు, సాయినాథ్, ప్రవీణ్, సంతోష్, సందీప్, సుమన్, భార్గవ్, శ్రావణ్, శివ, నరేష్, శ్రీధర్, శేఖర్, రఘు, అంజిరెడ్డి, కిరణ్, మధు, పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుడి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి ఇంచార్జీ బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 13(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అరుణ్ కుమార్ పుట్టిన రోజును కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో బాలానగర్ పార్టీ కార్యాలయంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్పా రెడ్డి, లక్ష్మయ్య, కుక్కల రమేష్, వరహాల స్వామి, అస్లాం, నజీర్, నరేందర్, గోవింద్, రమణ, మరియు ఇతర నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## హెచ్ఐఎల్ కాలనీలో విగ్నేశ్వరుడి లడ్డు వేలంలో పాటలో లడ్డూని దక్కించుకున్న కాలనీవాసి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 13(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ హెచ్.ఎ.ఎల్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాలనీలో జరిగిన లడ్డూ వేలం పాటలో రూ.53,500 లకు లడ్డూను కైవసం చేసుకున్న కాలనీ వాసి నాగుల వంచ వసంతరావు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, లక్ష్మణ్ కుమార్, సురేష్, శివసుందర్, శ్రీనివాస్, రమేష్ రెడ్డి, పొలాడి రాజు మరియు కమిటి కుర్రాల్లు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడిచేయడం సహేతుకం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి , సెప్టెంబర్ 13(వాయిస్ టుడే) బీశేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గురువారం బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై తన అనుచరులతో దాడికి పాల్పడ్డారు. శాసన సభయడైన అరికపూడి మంది మార్బలంతో కౌశిక్ రెడ్డిని దుర్భాషలాడుతూ ఇంటి అద్దాలను, పూల కుండీలను ధ్వంసం చేస్తూ హత్యాయత్నానికి పాల్పడడం సభ్య సమాజం తల దించుకునేలా పాల్పడడం సిగ్గుచేటని పలువురు బీఆర్ఎస్ నాయకులు సంఘటనను తీవ్రంగా ఖండించారు. అదే విధంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జరిగి నిదాడికి నిరసన తెలుపుతున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం పోలీసు తీరు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసన్నలోనే జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలను బాలానగర్ పోలీస్ స్టేషన్ కు తరలించి అరెస్ట్ చేశారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 14 సెప్టెంబరు 2024



ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో ప్రతిష్టించిన గణేశుడికి గత ఐదు రోజులుగా ప్రత్యేక పూజలు చేసి వినాయకుడిని యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ చెరువులో నిమజ్జనం చేస్తున్న ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యుల దృశ్యం.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## గణనాథుని పూజలు ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకుడు తంగెళ్లపల్లి లక్ష్మణ్



జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే): రహమత్‌నగర్ డివిజన్ లోని హెచ్.ఎఫ్ నగర్ వినాయకుని కి ప్రత్యేక పూజలు చేసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ తంగెళ్లపల్లి లక్ష్మణ్,సినియర్ ఉత్సవ సమితి పెద్దలు బంగారు ప్రశాంత్ గారు కొ కన్వీనర్ క్రిష్ణమొహాన్,మహేష్,రోహిత్,జ్యోతి, సురేష్ గౌడ్,భాస్కర్,లక్క మహేష్,విఙ్ణేష్ తదితరులు పాల్గొన్నారు.



## బోరబండ హనుమాన్ టెంపుల్ చైర్మన్‌గా నియమితులైన ఆనంద్ కుమార్

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే) బోరబండలో ఉన్న హనుమాన్ దేవాలయం పాలక మండలి చైర్మన్గా పి ఆనంద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి మధుబాబు, సికింద్రాబాద్ మరియు ఈవో కృష్ణ ప్రమాణస్వీకారం చేయించారు. ధర్మకర్తలు భక్తుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వివిధ బస్తిల నాయకులు ఆనంద్ కుమార్ ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. హనుమాన్ టెంపుల్ చైర్మన్ పి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఇంచార్జ్ మహమ్మద్ అజారుద్దీన్ మరియు స్పోర్ట్స్ చైర్మన్ అసదుద్దీన్ సహకారంతో చైర్మన్ గా నియమించడం జరిగిందని వాళ్లకి కృతజ్ఞతలు తెలిపారు.. హనుమాన్ దేవాలయ ధర్మకర్తలు సుధాకర్ .వి శకుంతల..ఎస్ శ్రీనివాస్ . కే సతీష్ కుమార్ ..కే మాలతి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ షరీఫ్ గౌస్ మహేందర్ యాదవ్ జగదీష్ గౌడ్ గుడి పూజారులు పంతులు పాల్గొన్నారు




## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం.. బహుజన రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

హైదరాబాద్: సెప్టెంబర్ 13( వాయిస్ టూ డే) హైదరాబాద్ నెక్లెస్ రోడ్ నీర కేఫ్ ఆవరణలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ గౌడ సంఘం 13వ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులంతా హాజరయ్యారు ఈ సమావేశంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ లు రాజకీయాల్లో మరింతగా ఎదగాలని చట్టసభల్లో గౌడ్ ల ప్రాతినిధ్యం పెరగాలని అన్నారు, రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై గౌడ్ ల ప్రాతినిధ్యం వహించాలని, వారికి అండగా తెలంగాణ గౌడ సంఘం ఉంటుందని అన్నారు,రాష్ట్రంలో గౌడ సామాజిక వర్గాన్ని బలోపేతమే లక్ష్యంగా ఏర్పాటైన తెలంగాణ గౌడ సంఘం గత ప్రభుత్వం తో గౌడ సామాజిక వర్గం బలోపేతంకై గౌడన్నల సమస్యలను, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేమని అన్నారు, ఈ నెక్లెస్ రోడ్ లో నిరా కేఫ్ ఏర్పాటు, గౌడ సంఘానికి ప్రభుత్వ స్థలంపై, గౌడ్ అన్నలకు సేఫ్టీ మోకులు అందించాలని, గత ప్రభుత్వం పైనే ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు, నేడు నిరాకేఫ్ ప్రారంభం సంతోషమని, నిరా కేఫ్ లను తెలంగాణలోని ప్రతి మండలంలో ఏర్పాటు చేయడం కోసం. గౌడ సామాజిక వర్గం బలోపేతం చేయడం కోసం. రాష్ట్రంలో యువగీతా కార్మికులను గుర్తించి ఎక్సైజ్ శాఖ వారికి లైసెన్సులు అందజేసేలా ,గీత వృత్తిని ప్రభుత్వం మెరుగుపరిచేలా గౌడ ఫెడరేషన్ కు నిధులు విడుదల చేసేందుకు నేటి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు అనురాధ గౌడ్, గౌడ సంఘం నాయకులు, దేవేందర్ గౌడ్, సుర్వి భీష్మ గౌడ్, లింగాల నాగేశ్వర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, నరేందర్ గౌడ్, నోముల సిద్దు గౌడ్ , నర్సింగ్ గౌడ్, ప్రశాంథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# మానవ జీవితంలో భాగమవుతున్న రోబోలు

### గీతం సెమినార్‌లో ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ రేఖా రాజా




వాయిస్ టుడే న్యూస్ పటాన్చెరు: ఇళ్ల పరిశుభ్రత నుంచి రిసెప్షనిస్టులు, వెయిటర్లుగా పనిచేస్తున్న సామాజిక రోబోల వరకు మానవ జీవితంలో రోబోట్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రాముఖ్యత పెరుగుతోందని, ఒకరకంగా రోబోట్లు మానవ జీవితంలో భాగమవుతున్నా యని ఐఐటీ హైదరాబాద్ లోని కృత్రిమ మేథ (ఏఐ) విభాగానికి చెందిన డాక్టర్ రేఖా రాజా అన్నారు..

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధ్వర్యంలో ఈనెల 12–13 తేదీలలో 'రోబోట్ ఆపరేటింగ్ సిస్టమ్' (ఆర్ వోఎస్)పై నిర్వహించిన రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సెమినార్ లో రోబోటిక్స్ పరిచయం, ఆర్ వోఎస్ ప్రాథమిక సూత్రాలు, సిమ్యులేషన్ (అనుకరణ), విజువలైజేషన్, రోబోట్ ప్రోగ్రామింగ్ వంటి కీలక అంశాలపై బీటెక్ రోబోటిక్స్ అండ్ ఏఐ విద్యార్థులకు అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేఖ మాట్లాడుతూ, మన రోజువారీ జీవితంలో భాగమువుతున్న రోబోట్లు మనం మాట్లాడే భాషను అర్థం చేసుకోవడం, వాటికి అమర్చిన సెన్సార్లు, కెమెరాల ద్వారా సజావుగా ప్రతిస్పందించడం. అవసరమని చెప్పారు. ఈ ప్రక్రియ ఆర్ వోఎస్ ద్వారా ప్రారంభించారని, వాటిని ఈ సెమినార్ ద్వారా విద్యార్థులు అనుభవ పూర్వకంగా అనగతం చేసుకుని, ఈ అధునాతన వ్యవస్థను ఉపయోగించి రోబోలను అదుపు చేయగలరని అన్నారు. నెదర్లాండ్స్ లోని వాగెనింగెన్ విశ్వవిద్యాలయానికి చెందిన అక్షయ్ కుమార్ బురుసా, ముఖ్యంగా వ్యవసాయంలో రోబోటిక్స్ వినియోగిస్తున్న తీరును వివరించారు. వ్యవసాయంలో తరచుగా కనిపించే సంక్లిష్టమైన, నిర్మాణాత్మకమైన వాతావరణాలను నిర్వహించగల సామర్థ్యం గల రోబోట్లను అభివృద్ధి చేయడానికి ఆర్ వోఎస్ ఎలా. ఉపయోగిస్తున్నారనే దానిపై పలు అంతర్గత విషయాలను ఆయన విద్యార్థులతో పంచుకున్నారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య అతిథులను స్వాగతించి, సత్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు ప్రొఫెసర్ సి.శ్రీనివాస్, ప్రొఫెసర్ సి.ఈశ్వరయ్యల మార్గదర్శనంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఏ. కిరణ్ కుమార్, డాక్టర్ జయప్రకాష్ శ్రీవాస్తవ ఈ రెండు రోజుల జాతీయ సెమినార్ ను సమన్వయం చేశారు. బీటెక్ రోబోటిక్స్ అండ్ ఏఐ విద్యార్థులతో పాటు రోబోటిక్స్ పట్ల ఆసక్తి ఉన్న ఇతర విద్యార్థులు కూడా ఈ చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు.

## ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్....



(ఎఫ్‌హెచ్‌ఈఆర్‌ఎఫ్), స్టిల్‌బర్త్ సొసైటీ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో హైదరాబాద్‌లోని పార్క్ హోటల్‌లో సెప్టెంబర్ 13 నుంచి 15 వరకు రెండో వార్షిక స్టిల్‌బర్త్ సొసైటీ ఆఫ్ ఇండియా సదస్సును సగర్వంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం 200 మందికి పైగా ఆరోగ్య సంరక్షణ నిపుణులు, విధాన రూపకర్తలు, పరిశోధకులు, కమ్యూనిటీ న్యాయవాదులను ఒకే వేదికపైకి తెచ్చింది. వీరంతా 2030 నాటికి భారత దేశంలో మృత శిశు జననాల రేటును ప్రతి 1,000 జననాలకు 10కి తగ్గించడం అనే ఏకైక లక్ష్యంతో నడుం బిగించారు. ప్రపంచ ప్రముఖులు నాయకత్వం వహించిన ఈ మూడు రోజుల సదస్సులో వర్క్‌షాప్‌లు, రీసెర్చ్ పేపర్ ప్రెజెంటేషన్‌లు, కీనోట్ చర్చలు, ఆకర్షణీయమైన ప్యానెల్ చర్చలు నిర్వహించారు.



## హబ్సిగూడ కాకతీయ నగర్‌లో కోలహాలలాతో గణనాథుని శోభాయాత్ర

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): హబ్సిగూడ కాకతీయ నగర్ లోని గణనాథుడికి హిందూ జన జాగరణ సమితి ఆధ్వర్యంలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ముందుగా గణనాథుడి లడ్డు ని భక్తుల మధ్య వేలంపాట వేశారు, పాటలో పాల్గోని స్వామి వారి లడ్డు 25 వేలు రూపాయలకు రమాకాంత్ రెడ్డి దక్కించుకున్నరు. తదనంతరం గణనాదుడు భక్త జన సందోహం మధ్య ఘనంగా కోలాహలాలతో శోభయాత్ర మధ్య బయలుదేరాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, హబ్సిగూడ మాజీ కౌన్సిలర్ కైలాసపతి గౌడ్, హిందూ జన జాగరణ సమితి ఆర్గనైజర్ శివ శైలేందర్, కమిటీ సభ్యులు బొమ్మగోని రఘుపతి గౌడ్, అల్కాపురి సురేష్, మధుమోహన్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, వెంకటేష్ కట్ట భాస్కర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్యు స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలి

### పిడీఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): ఈనెల 30న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న పిడిఎస్యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు సర్వోత్సవ సభ గోడపత్రికను శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమానికి ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, ప్రొఫెసర్ కాశీం, ఐఎఫ్టీయూ నాయకురాలు ఎస్ఎల్ పద్మ తదితరులు హాజరై మాట్లాడారు. గడచిన 50 ఏళ్లలో విద్యార్థుల సమస్యల పట్ల పిడిఎస్యు ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. విద్యను హక్కుగా కావాలని పోరాడిన చరిత్ర పిడిఎస్యు కి ఉందన్నారు. కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు నామాల ఆజాద్, అనిల్, నరేందర్, భాస్కర్, ప్రవీణ్, కావ్య తదితరులు పాల్గొన్నారు.






## చిన్నారి విద్యార్థులు ఘనంగా నిర్వహించిన గణేష్ నిమజ్జన ఉత్సవాలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): హిందూ సంప్రదాయాలు వెలిబుచ్చేలా, చూపరులను ఆకట్టుకునేలా సికింద్రాబాద్ మొండ మార్కెట్ డివిజన్ పరిధిలోని మారుతి వీధి సంజన ప్లే స్కూల్ చిన్నారి విద్యార్థులు గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని శుక్రవారం రోజు అట్టహాసంగా ఉల్లాసంగా నిర్వహించారు. హిందూ సాంప్రదాయాల్ని వెల్లుబుచ్చుకునే విధంగా తలలకు గణేష్ మహరాజ్ రిబ్బన్ల ను కట్టుకొని రంగులు పూసుకుంటూ ఆటపాటలతో జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ డాన్సులు స్టెప్పులు వేస్తూ ముందుకు సాగారు ప్రధాన రోడ్డు పై వెళుతున్న వాహనదారులు పాదాచార్లు వీరు చేస్తున్న ఉత్సవాలను చూస్తూ ఎక్కడికి అక్కడే నిలిచిపోయి ఆనందాన్ని వ్యక్తపరిచారు. యూనిక్ యూనిఫామ్ తో పిల్లల మధ్య కెమిస్ట్రీ, కోఆర్డినేషన్, వారి మధ్య ఐక్యతను కనిపించే విధంగా ఈ ఉత్సవాలు ముందుకు సాగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు జె.శారద, తో పాటు ఉపాధ్యాయులు, చిన్నారి విద్యార్థిని, విద్యార్థుల, తల్లిదండ్రులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్‌ను తక్షణమే రద్దు చేయాలి

### ఓయూ పరిశోధక విద్యార్థులు



సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ వల్ల రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తికి ఆటంకం కలుగుతుందని, కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ ను తక్షణమే రద్దు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడే గుర్తించిందని, పలువురు ఎమ్మెల్యేలు అసెంబ్లీలో కూడా చర్చించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కామన్ రిక్రూట్మెంట్ బోర్డుకు అనుకూలంగా ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నా యన్నారు. తక్షణమే కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ ను రద్దుచేసి యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఓయూ పరిశోధక విద్యార్థులు కోట శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, ఆర్ ఎల్ మూర్తి, నిజ్జన రమేష్, సుమంత్, రవి నాయక్, సలీం పాషా, ఆశప్ప, రుక్మత్ పాషా, మల్సూర్ పాల్గొన్నారు.



## ఏచూరి మరణం కమ్యూనిస్టు ప్రగతిశీల ఉద్యమాలకు తీరని లోటు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ప్రగతిశీల ఉద్యమాలకు తీరని లోటని పలువురు నాయకులు పేర్కొన్నారు. సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి శుక్రవారం ఓయూలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట శ్రీనివాస్ గౌడ్, ఓయూ కార్యదర్శి రవి నాయక్, ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు లెనిన్ తదితరులు పాల్గొన్నారు. తార్నాకలో సిపిఐ సికింద్రాబాద్ జిల్లా కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తార్నాక చౌరస్తాలో సీతారామయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# సమస్యను పరిష్కరించలేని జిహెచ్ఎంసి అధికారులు!

## అవగాహనా రాహిత్యమా... విధుల పట్ల నిర్లక్ష్యమా..!



సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): కొంతమంది ఉన్నతాదికారుల దృష్టిలోపం, నిర్లక్ష్య వైఖరి, అవసరం ఉన్న ప్రదేశంలో శాశ్వత పరిష్కార మార్గాలు చూపకపోవడం వల్ల, క్రింది స్థాయి ఉద్యోగులకి సరియైన సూచనలు ఇవ్వకపోవడం చేత కొన్ని ప్రదేశాల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి బస్తీల్లో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. అనేకమార్లు పత్రికలో కథనాలు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై విధుల పట్ల వారి నిర్లక్ష్య వైఖరి కనబడుతుంది. చెత్తకుప్ప లు మురికి మురుగు పేరుకుపోయిన ప్రదేశాల్లో నివాసాలు ఏర్పరచుకొని మేమున్నామంటూ ఇంటింటికి వెళ్లి వాటి ప్రతాపం చూపిస్తూ డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులను వ్యాపింప చేస్తూ మనుషుల ఆరోగ్యాలతో ఆడుకుంటూ ఉంటున్నాయి ఈగలు, దోమలు. కొన్ని సమయాల్లో అయితే మనుషులు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన సంఘటనలు, ప్రాణాలు వదిలిన సంఘటనలూ ఉన్నాయి. ఎన్నో సంఘటనలు జరుగుతున్నా రోజు రోజుకి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ కేసులు పెరుగుతున్నా, వీటిని అరికట్టాలంటే ముందుగా పరిసర ప్రాంతాల్లోని మురుగు, చెత్తా చెదారాన్ని తొలగించాలి, అవసరమైన చోట శాశ్వత పరిష్కార మార్గ పనులు చేపట్టాలి. దీని కనుగుణంగా నే జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు ముందుండి అహర్నిశలు శ్రమించి వారి విధుల్లో భాగంగా పరిసర ప్రాంతాల్ని శుభ్రపరుస్తూ ఉంటారు. అంతేకాకుండా ఇంటింటి కి వెళ్లి వాహనాల ద్వారా చెత్త సేకరించి వారి బాధ్యతను నిర్వహిస్తున్నారు.


వాయిస్ టుడే
15 Jul 2024 - Page 3

మురికి కూపంలా బస్తీలు...?

స్వాగతం పలుకుతున్న చెత్త కుప్పలు...

ఫుట్ పాత్‌ల ఆక్రమణ, శాశ్వత వ్యాపార కేంద్రాల ఏర్పాటు

రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ లు..

పట్టించుకోని మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు

అయినా కొన్ని ప్రదేశాల్లో 24 గంటలు చెత్త కుప్పలు కనిపిస్తూనే ఉంటున్నాయి. పారిశుద్ధ్య సిబ్బంది శ్రమించి పనిచేసినా ఫలితం శూన్యం. కారణం ఉన్నతాధికారుల దృష్టిలోపం, నిఘా వైఫల్యం అని చెప్పవచ్చు సరియగు నిర్ణయాలు, చర్యలు తీసుకోకపోవడం అనవచ్చు.

**రహదారిలో ముందు దర్శనం ఇచ్చే చెత్తకుప్ప**

మానికేశ్వరి నగర్ లోకి అడుగుపెట్టగానే ముందుగా నేనున్నానంటూ దర్శనమిచ్చేది పేరుకుపోయిన చెత్త కుప్పే, అదీ బస్తీ ప్రధాన రహదారిపై ఎల్లవేళలా 24 గంటలు దర్శమిస్తూ....నే ఉంటుంది. పారిశ్యుద్ద కార్మికులు దాన్ని శుభ్రం చేసినా మరు క్షణం నుంచే మళ్లీ అక్కడ చెత్త పొగవు తూ ఉంటుంది. పారిశ్యుద్ద కార్మికులు శుభ్రం చేస్తూ ఉంటారు కానీ అధికారులు మాత్రం దీనికి శాశ్వత పరిష్కార మార్గం చూపరు. జనావాసాలు ప్రారంభమైన ప్రదేశం లోనే ఈ చెత్తకుప్ప దర్శమిస్తూ ఉంటుంది, దీని పరిసర ప్రాంతాల్లో అనేక తినుబండారాల దుకాణాలు, అడుగుల దూరంలోనే మున్సిపల్ వారు ఆహారం పంపిణీ చేసే స్థలము ఉంది. ఎన్నోసార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా ఈ ప్రదేశంలోని చెత్త కుప్ప ని శాశ్వతంగా తొలగించడానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇంటింటికి చెత్త సేకరణ జరుగుతుండగా మళ్లీ ఈ చెత్తకుప్పల దర్శనమేంటో అధికారులకే తెలియాలి. ఇకనైనా అధికారులు దృష్టి సారించి ఈ ప్రధాన రహదారిపై ఉన్న చెత్తకుప్ప ని శాశ్వతంగా తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటిని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

**కమిటిలో మాల మంత్రి లేరు**

**మంత్రుల కమిటీ లోనే మాలలకు అన్యాయం జరిగింది**

**న్యాయమూర్తి తో కమిషన్ వేయాలని**

**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ చెన్నయ్య**



బషీర్ బాగ్ : సెప్టెంబర్ 13 ( వాయిస్ టుడే ) ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని వెంటనే ఉప సంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ చెన్నయ్య డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వర్గీకరణ అమలు కోసం మంత్రుల కమిటీ ఏర్పాటు చేయడాన్ని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటి వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని తెలిపారు. ఇది ఏకపక్షంగా ఉన్న ఈ మంత్రుల కమిటితో తెలంగాణ లో మాల, మాల అనుబంధ కులాలకు ఏమాత్రం న్యాయం జరగదని. ఏ ఒక్క మాల మంత్రి లేకుండా కమిటిని ఎలా నియస్తారని ప్రశ్నించారు. రెడ్డి, మాదిగ, ఎస్టీ, బిసి, బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు ఉన్నారు కాని మాల సామాజిక వర్గం నుంచి మంత్రి కమిటీలో ఎందుకు లేరన్నారు. వర్గీకరణ కోసం ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్టి, సహకరించిన దామోదర్ రాజనర్సింహ కమిటీలో ఉండగా మాలలకు ఎలా న్యాయం జరుగుతుందన్నారు. ఈ కమిటి స్థానంలో న్యాయమూర్తి తో కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో మాదిగల జనాభా కంటే మాల , మాల ఉప కులాల జనాభా ఎక్కువగా ఉందని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటితో మాలలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మంత్రుల కమిటీని రద్దు చేసి సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమితి కో కన్వనర్లు బూర్గుల వెంకటేశ్వర్లు, కరణం కిషన్ , బత్తుల రాంప్రసాద్ ,గోపోజు రమేష్ , బేరా బాలకృష్ణ , జంగా శ్రీనివాస్ , ఆవుల సుదీర్ , మారుతి తదితరులు పాల్గొన్నారు.



## ఆరుగురు డైరెక్టర్లను గెలిపించుకొని సత్తా చాటిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఓట్లు వేసి గెలిపించిన పాల ఉత్పత్తిదారుల చైర్మన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం మదర్ డైరీ నార్మల్ పాలక వర్గం ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచిన ఆరుగురు అభ్యర్థులు భారీ మెజార్టీతో డైరెక్టర్లుగా గెలిచారు. ఈ సందర్భంగా హయత్ నగర్ మదర్ డైరీ వద్ద,ఉమ్మడి నల్లగొండ,రంగారెడ్డి,ఆలేరు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పాల ఉత్పత్తిదారుల చైర్మన్ల సంబరాలు అంబరాన్ని అంటాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచిన అభ్యర్థుల్లో గెలిచిన ఆరుగురు డైరెక్టర్లు. గుడిపాటి మధుసూదన్ రెడ్డి, కల్లేపల్లి శ్రీశైలం, పుప్పాల నర్సింహులు,బత్తుల నరేందర్ రెడ్డి,రుద్రాల నరసింహారెడ్డి, మండలి జంగయ్యలు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఉమ్మడినల్లగొండ -రంగారెడ్డి మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గెలిచిన ఆరుగురు డైరెక్టర్లకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలకు సహకరించిన ఉమ్మడి నల్లగొండ మంత్రులకు,ఎమ్మెల్యేలకు,ఎంపీకు,ఎమ్మెల్సీలకు,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు,మండల,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు,తదితరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలకు అదనపు స్కూల్ బస్ కేటాయించాలి

**విద్యార్థుల తల్లి తండ్రుల పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంబించిన మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



కరీంనగర్ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే)రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల కు నిత్యం 17 గ్రామాల నుండి 350 బాలికలు 100 బాలురు మొత్తం 450 మంది డే స్కాలర్స్ గా వస్తున్నారని వీరికి రెండు బస్ లు మాత్రమే ఉన్నందున ఒక్కో బస్సు రెండు ట్రిప్పు లు వేయవలసి రావడం తో మొట్టమొదటి గ్రామ విద్యార్థి ఉదయం 7 గంటలకు బస్ లో బయలు దేరితే చిట్ట చివరి గ్రామానికి బస్సు సాయంత్రం 7 గంటలకు చేరుతుందని విద్యార్థుల ఇబ్బందులు దృష్టి లో ఉంచుకుని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని అదనపు బస్ మంజూరు చేయించాలని చొప్పదండి తాజా మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో విద్యార్థుల తల్లి తండ్రులు

ముఖ్యమంత్రి, రవాణా మంత్రి, జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు రాసిన పదహారు వందల విజ్ఞాపన ఉత్తరాలను పోస్ట్ బాక్స్ లో వేస్తూ పోస్ట్ బాక్స్ ఉద్యమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడు కోసుల దూరంలో ఉన్న ఆదర్శ పాఠశాలకు వెళ్ళడానికి మూడు గంటల సమయం పట్టడం బాధాకరమని. భారత, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఏ దేశం లో కూడా పాఠశాల విద్యార్థులు ఇంటి నుండి బడి కి చేరడానికి మూడు గంటలు ప్రయాణించడం లేదని. రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఇడుములను ప్రభుత్వం పట్టించుకోవాలన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం దళిత బహుజనులైతే అందులో 80% బాలికలని బడుగు బలహీన వర్గాల విద్యను, బాలికా విద్యను ప్రోత్సహించవలసిన ప్రభుత్వం బడికి వెళ్ళే విద్యార్థులకు. బస్ కేటాయించకుండా వారి విద్యకు. మోకాలడ్డటం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ తీరు వలన అనేక మంది విద్యార్థిని విద్యార్థులు వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలలకు కళాశాలలకు వెళ్తున్నారని అదనపు బస్ కేటాయించి రుక్మాపూర్ మోడల్ స్కూల్ ను నిజమైన ఆదర్శ పాఠశాల గా నిలపాలని ముఖ్యమంత్రి కి, రవాణా మంత్రికి, జిల్లా కలెక్టర్ కు స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కు ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉడుత రమేష్ జేరిపోతుల లక్ష్మి, సందనవేణి కొమురయ్య, నీలి లక్ష్మణ్, నీలి మల్లయ్య, బసరవేని తిరుపతి, దీకొండ లచ్చయ్య, గసిగంటి రవి, యామ గంగయ్య, తీగల పరమేష్ ఎరుకల తిరుపతి గౌడ్, ముంజాల అశోక్, బోనగిరి శ్రీనివాస్, మామిడి కనకయ్య పాల్గొన్నారు.



## దేశ చరిత్రలో బీసీలకు తీవ్ర అన్యాయం.. ఇక సహించేది లేదు

**బీసీల వాటా ఇవ్వాల్సిందే**

**బిసి విద్యార్థి ఉద్యోగ వివిధ సంఘాల సమావేశంలో ఆర్ కృష్ణయ్య**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశ చరిత్రలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య అన్నారు. ఇక సహించేది లేదని బీసీల వాటా బీసీలకు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యానగర్ బిసి భవన్ లో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య ను శాలువాతో సత్కరించి భారీ కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ దేశానికి ఉత్పత్తులు అందించే బీసీలు విద్యార్థులు, ఉద్యోగులు సబ్బండ వర్గాలకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు 76 సంవత్సరాలుగా అన్యాయం చేస్తూనే ఉన్నారని విమర్శించారు. బీసీల జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధితో పాటు రాజకీయంగా వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లపై చర్చ జరుగుతుందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. బీసీ జాతి అభివృద్ధి కోసం ఆర్ కృష్ణయ్య పోరాడుతూనే ఉన్నారని ఇకముందు కూడా వారితో పోరాటం చేస్తామన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశంలో బీసీలు కూడా అభివృద్ధి చెందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రధాని నరేంద్ర మోడి చొరవ తీసుకొని వెంటనే పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభలో 50% రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఉన్నత విద్య ప్రమాణాలను మెరుగుపరిచి బీసీలకు విద్య అందే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీల ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, వెంకటేష్, అనంతయ్య, గౌరిగి మల్లేష్ యాదవ్, నందగోపాల్, రాజ్ కుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షునికి జన్మదిన శుభాకాంక్షలు

**ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు**



ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్13 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు.

## మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట ఇవ్వాలి

**బీసీ నేషనల్ మహిళా కన్వీనర్ గుంట్రెడ్డి రమాదేవి**



సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళా బిల్లులో బీసీ మహిళ సబ్ కోట ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం బీసీ నేషనల్ మహిళా కన్వీనర్ గుంట్రెడ్డి రమాదేవి డిమాండ్ చేశారు. బీసీ మహిళలకు సబ్ కోట ఇచ్చినప్పుడే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శుక్రవారం విద్యానగర్ బిసి భవన్ లో ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రమాదేవి ఆర్ కృష్ణయ్య కు శాలువా కప్పి కేక్ కట్ చేపించి పూల బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిసి ప్రజల హక్కుల కోసం దశాబ్దాలుగా ఆర్ కృష్ణయ్య పోరాటం చేస్తున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు, బీసీ మహిళ సబ్ కోట తో పాటు అనేక సమస్యలు హక్కులు పరిష్కారం కోసం ఆయనతో కలిసి పోరాటం చేస్తామన్నారు. బిసి హక్కుల సాదాన్నే లక్ష్యంగా ఆయనతో కలిసి ముందుకు నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మహిళా విభాగం ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద కుంకుమ పూజ కార్యక్రమలు, అన్నదానం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 13 రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీనగర్ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుంకుమ పూజ కు మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.యువకులు,పెద్దలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. .ఈ సందర్భంగా మహిళలు ,గ్రామస్తులు వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మంటపాల నిర్వాహకులు, యూత్ సభ్యులు హాజరయ్యారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 14 సెప్టెంబరు 2024



## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 13: బోయినపల్లి మండల కేంద్రం లోని బి సి కాలనిలో భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నరు.గణేష్ నవరాత్రి ఉత్చవల్లో భాగంగా శుక్రవారం బి సి కాలని వారి సహకారం తో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే గణపతి, విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని , గణనాధుడి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలిగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

## వినాయక మండపం వద్ద కుంకుమ పూజ



కరీంనగర్ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే)కరీంనగర్ నగరంలోని 21వ డివిజన్ సీతారాంపూర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ లో గౌడ హాస్టల్ దగ్గర వినాయక నవరాత్రుల్లో భాగంగా గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించారు. కుంకుమ పూజ అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 13: మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో బి అర్ ఏస్ నాయకులు గుంటి శంకర్ , చింధం రమేష్ తో పాటు పలువురిని అరెస్టు చేశారు.బి అర్ ఏస్ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య ను కరీంనగర్ లోని ఆయన నివాసం లో పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు.నిన్న కౌశిక్ రెడ్డి ఇంటిపై అరెకపూడి తన అనుచరులతో కలిపి దాడి చేశారు. దీన్ని నిరసిస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు పిలుపుమేరకు ఉదయం బి ఆర్ ఎస్ నాయకులు హైదారాబాద్ వెళ్తారనే సమాచారం తో పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని పేర్కొన్నారు. అధికార బలంతో BRS నాయకులను అరెస్టు చేయడం ఈ ప్రభుత్వానికి తగదన్నారు. అక్రమ అరెస్టు లతో ఉద్యమాన్ని ఆపలేరని బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు.మాజీ మంత్రి హరీశ్ రావు సీపీ కార్యాలయాన్ని ముట్టడికి పిలుపునివ్వగా హైదరాబాద్ కు వెళ్తారని ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని అన్నారు.



## బిజేపి సభ్యత్వ నమోదులో మండలాన్ని ముందుంచాలి

### మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యాదర్శి మాడ వెంకటరెడ్డి

కరీంనగర్ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే)భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లాలోనే శంకరపట్నం మండలాన్ని అగ్ర భాగాన ఉంచాలని జిల్లా ప్రధాన కార్యాదర్శి మాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనీల్ అధ్యక్షతన ప్రారంభించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మాడ వెంకటరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రతి బూతు నుండి 200 పైగా సభ్యత్వాలు చేపట్టాలని, సభ్యత్వం తీసుకోవాలనుకునేవారు 8800002024 ఫోన్ నెంబర్ కి మిస్ కాల్ ఇస్తే లింక్ వస్తుందని, ఆ లింక్ ద్వారా సభ్యత్వం సులువుగా చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం బిజేపి నాయకులకు సభ్యత్వ నమోదు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండు కొమురయ్య, , మండల ప్రధాన కార్యదర్శులు దాసారపు నరెందర్, కొయ్యడ అశోక్, సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు నిమ్మశెట్టి సంపత్ రావు, చెర్ల శ్రీనివాస్, పోతునూరి రాజు, వివిధ మోర్చాల మండల అధ్యక్షులు కనకం సాగర్, చుక్కల శ్రీకాంత్, బిజిలి సారయ్య, శక్తి కేంద్రం ఇంచార్జీలు, రాసమల్ల శ్రీనివాస్, రేమిడి రాజిరెడ్డి, కొయ్యెడ కుమారస్వామి, నాయకుకు దాసరి సంపత్, రెడ్డి శ్రీనివాస్, ఆడెపు నర్సయ్య, తిరుమల్ రెడ్డి వివిధ గ్రామాల బూత్ స్థాయి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు శాఖ ఆద్వర్యంలో మానాలలో ఉచిత వైద్య శిబిరం





### శాంతి భద్రతలతోపాటు వైద్య శిబిరాలు అభినందనీయం

### గ్రామాలు ఆరోగ్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం

### - ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్

వేములవాడ, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే): పోలీసుల ఆద్వర్యంలో శాంతి భద్రతల సేవలు అందించడంతో పాటు వైద్య శిబిరాలు అభినందనీయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కొనియాడారు. రుద్రంగి మండలం మానాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆరోగ్య శాఖ,అశ్విని హాస్పిటల్ ,రెనే హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ అఖిల్ మహాజన్ శు క్రవారం ప్రారంభించారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి రుద్రంగి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజల నుండి వచ్చిన సుమారు 800 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. మారుమూల గ్రామ ప్రజలకు మేము ఉన్నాం అంటూ భరోసా కల్పిస్తూ వారికి సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అభినందనియమని కొనియాడారు.

గ్రామాలు ఆరోగ్యం ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, మారుముల ప్రాంతం మైన మానాల చుట్టూ ప్రక్కల గ్రామాలకు గతంలో ఏదైనా సమస్య తలెత్తుతే ఒకక్కారు ఇద్దరు తప్ప ఎవరు రని పరిస్థితి నుండి ప్రస్తుతం మేము ఉన్నాం అంటూ మానాల చుట్టుపక్కల గ్రామాలు భరోసా జిల్లా అధికార యంత్రాంగం కల్పించిందని వివరించారు.

పోలీస్ శాఖ అనగానే శాంతి భద్రతల పరిరక్షణ ఒక్కటే తప్ప ఇతరత్రా సమస్యలు దూరంగా ఉంటుందని అనే ముద్ర నుండి సామాజిక రుగ్మతలు రూపుమముతూ ఏదైనా సమస్యలు తలెత్తుతే మేము ఉన్నాం అంటూ సామాజిక సేవకులు అందిస్తు జిల్లా ప్రజలకు భరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలోని జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మానాల గ్రామంతో చిన్నప్పటి నుండి మంచి అనుబంధం ఉందని, మానాల చుట్టూ ప్రజల సమస్యలు పరిష్కారంలో బాగంగా ఇక్కడ ఉన్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చక్కటి నిర్ణయమని వివరించారు. త్వరలో రుద్రంగి మండల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ప్రభుత్వ ఉచిత వైద్యం ,విద్య అనే లక్ష్యంతో ముందుకు వెళు ్తందన్నారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతం అయిన మానాల చుట్టూ ప్రక్కల ప్రజల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. మెగా ఉచిత వైద్య శిబిరాన్నీ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యంగా ఉండటానికి మధ్యపాననికి దూరంగా ఉండాలని, ఈ ప్రాంతంలోని ప్రజలకు రక్తహీనత సమస్యలు ఉన్నాయని వాటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించాలన్నారు. అవసరమైతే కరీంనగర్, హైదరాబాద్ ఆసుపత్రికి పంపి ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో మీ కోసం కార్యక్రమంలో భాగంగా మానాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామాల్లో యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పిల్లల నడవడిక తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, గంజాయి కి అలవాటు పడిన వారిని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డి ఆడిక్షన్ సెంటర్ కి పంపించాలని సూచించారు. డీఎంహెచ్ఓ వసంతరావు, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, సీఐలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్ఐలు,డాక్టర్లు ఉన్నారు.

## శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరపాలి

### వేములవాడ రూరల్ సి ఐ శ్రీనివాస్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 13: వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. గురువారం బోయినపల్లి మండల కేంద్రంలోని ఎన్నాడి రాధమ్మ ఫంక్షన్ హాల్ లో గణేష్ ఉత్సవ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలానికి చెందిన వినాయక మండపాల నిర్వాహకులతో ఎస్సై పృథ్వీధర్ గౌడ్ సమావేశం నిర్వహించగా, వేములవాడ రూరల్ సి ఐ శ్రీనివాస్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు,ఈ సందర్భంగా సమావేశం ని ఉద్దేశించి వేములవాడ రూరల్ సి ఐ మాట్లాడుతూ మండలంలో ఉన్న 23 గ్రామాల్లో మొత్తం 121 వినాయకులని ఆన్లైన్లో నమోదు చేసుకోవడం జరిగినదని, అట్టి అన్ని వినాయకులను జియో ట్యాగింగ్ చేసి ప్రతిరోజు బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. ఈ నెల 15 16 తేదీలలో ఎక్కువ మొత్తంలో వినాయకుల నిమజ్జనం ఉన్నదని నిమజ్జన సమయంలో డీజే లకు ఎలాంటి అనుమతులు లేవని ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలని అన్నారు. డీజేలు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నిమజ్జనం చేసేవారు వినాయకుడిని వాహనంలో ఎక్కించేటప్పుడు, చెరువులో నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని లేనిచో ప్రమాదాలు జరగడానికి అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు .వినాయక నిమజ్జన సమయంలో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు చెరువు వద్ద జాగ్రత్తలు వహించి దూరంగా ఉండాలని, పెద్ద పెద్ద వినాయకులు ఉన్నవారు ముందు రోజే రూట్ ను చూసుకొని ఆ రూట్ ప్రకారమే వెళ్లాలని, వినాయక శోభాయాత్రకు ఎలాంటి ఆటంకం కలిగినా వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు. వినాయక మండపాల వద్ద మద్యం సేవించి ఆగడాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సి ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పృథ్వీధర్ గౌడ్ హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య గౌడ్, కానిస్టేబుల్ రాజ్ కుమార్ లు ఉన్నారు.





## వినాయక మండపాల వద్ద మద్యం సేవించి ఆగడాలు చేస్తే కఠిన చర్యలు

### శాంతియుత వాతావరణం లో వినాయక నిమజ్జనం జరపాలి

### వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్

వేములవాడ, సెప్టెంబర్ 14 (వాయిస్ టుడే) వేములవాడ రూరల్ మండలంలో వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణం లోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో వేములవాడ రూరల్ మండలం కి చెందిన వినాయక మండపాల నిర్వాహకులతో రూరల్ ఎస్ఐ మారుతీ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించగా, వేములవాడ రూరల్ తహసీల్దార్.సుజాత, ఎంపిడిఓ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ అనిల్ కుమార్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు, ఈ సందర్భంగా సమావేశం ని ఉద్దేశించి వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ఉన్న 16 గ్రామాల్లో మొత్తం 96 వినాయకులని ఆన్లైన్లో నమోదు చేసుకోవడం జరిగినదని, అట్టి అన్ని వినాయకులను జియో ట్యాగింగ్ చేసి ప్రతిరోజు బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని వినాయక మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండడానికి అగ్నిమాపక నిరోధ వస్తువులు పెట్టాలని వినాయకుల సంరక్షణ కొరకు ప్రతి ఒక్కరు సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ నెల 15,16 తేదీలలో ఎక్కువ మొత్తంలో వినాయకుల నిమజ్జనం ఉన్నదని ఈ రోజులలో నిమజ్జనం చేసేవారు వినాయకుడిని వాహనంలో ఎక్కించేటప్పుడు, చెరువులో నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని లేనిచో ప్రమాదాలు జరగడానికి అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు వినాయక నిమజ్జన సమయంలో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు చెరువు వద్ద జాగ్రత్తలు వహించి దూరంగా ఉండాలని, పెద్ద పెద్ద వినాయకులు ఉన్నవారు ముందు రోజే రూట్ ను చూసుకొని ఆ రూట్ ప్రకారమే వెళ్లాలని, వినాయక శోభాయాత్రకు ఎలాంటి ఆటంకం కలిగినా వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు. వినాయక మండపాల వద్ద మద్యం సేవించి ఆగడాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సి ఐ తెలిపారు.

# అల్ఫోర్స్‌లో వేడుకగా శ్రీమహాలక్ష్మీ, కుంకుమ పూజ



కరీంనగర్ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే)స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మీ మరియు కుంకుమ పూజను వేదమంత్రాల మధ్య శ్రీ మహాలక్ష్మి మాతకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత డా. వి. నరేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... శ్రీమహాలక్ష్మీ పూజను ఆచరించడం వలన సకల శుభాలు కల్గుతాయని మరియు లోకం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. శ్రీ వినాయకుని పూజ చేయడం వలన ఎన్నో లాభాలు చేకూరుతాయని మరియు సకల పాపాల నుండి విముక్తి పొందవచ్చని తెలుపుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొదించుకోవాలని మరియు పూజలు చేసి లోకకళ్యాణమై పలు కార్యక్రమాలను కుడా చేపట్టి ముందంజలో ఉండాలని చెప్పారు. కుంకుమ పూజ మహిళలకు చాలా విశిష్ఠమైనదని మరియు సౌభాగ్యం కల్గిస్తుందని చెప్పారు. నేడు చాలా మంది వివిధ పనుల్లో నిమగ్నమవడం వలను దేవుని కార్యాలకు దూరమవుతున్నారని చెప్పారు. ఉపవాసంతో పూజ చేయడంలో కోరిన కోర్కెలు తీరుతాయని చెప్పారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా వేదబ్రహ్మణుల సలహాలు, సూచనలు పాటిస్తూ నవరాత్రుల్లో స్వామివారికి ప్రీతికరమైన పూజలను చేస్తూన్నామని తెలుపుతూ ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో నియమనిభంధనలు పాటించి ముక్తికి మార్గాన్ని పొందాలని కోరారు. నవరాత్రోత్సవాల సందర్భంగా వివిధ క్యాంపస్లో వివిధ రోజుల్లో వివిధ పూజ కార్యక్రమాలను చేస్తూన్నామని తెలుపుతూ ధర్మాన్ని పాటిస్తూ, దయతో మెదులుతూ ఆ దేవుని ఆశ్శీస్సులను పుష్కలంగా పొందాలని కోరారు. కుంకుమ పూజలో భాగంగా ఉపాధ్యాయురాళ్ళు దేవిశ్లోకాలను పఠించి భక్తి భావాన్ని మరియు అధ్యాత్మిక వాతావారణన్ని పెంపొదించారు. ఈ కార్యక్రమంలో వివిధ క్యాంపెస్లకు చెందిన ప్రిన్సిపాల్స్, సుమారు 200 మంది సూవాసినిలు అధిక సంఖ్యలో సాముహికంగా నిర్వహించారు. పూజానంతరం తీర్థప్రసాదాలను వితరణ చేసి అన్నదానం చేసారు.

# సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

**సెప్టెంబర్ 17 ప్రజా పాలనా దినోత్సవం అర్థరహితం**

**సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 13: రజాకార్ల ను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా వరంగల్ పోచమ్మ మైదానంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధులు చెన్నబోయిన అప్పన్న - కమలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సాయుధ పోరాట వారోత్సవాల సభకు సిపిఐ మండల కార్యదర్శి బుస్సా రవీందర్ అధ్యక్షత వహించారు ఈ సభలో తక్కళపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్రే లేదని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు కపట నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేమదుకేనని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కాని ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడం అర్థ రహితమన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజాం పై పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నదని అన్నారు. నాటి పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏ మాత్రం లేదని, సాయుధ పోరాటానికి వారసులు ఒక్క కమ్యూనిస్టులేనని అన్నారు. భూస్వాములకు, దోపిడీ దారులకు నైజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నైజాం సర్కారు పై సాయుధ పోరాటానికి సిపిఐ పిలుపునిచ్చిందన్నారు. ఆ పోరాటంలో తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్య మొదలుకొని నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. బీజేపీ కు తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, నాయకులు గన్నారపు రమేష్, గుండె బద్రి, తాళ్లపల్లి రహేలా,జన్ను రవి, గోవర్దనా చారి,దామెర క్రిష్ణ, పరికిరాల రమేష్, మహ్మద్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నగర్ కాలనీలో సామూహిక కుంకుమార్చన పూజ



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-13(వాయిస్ టుడే): గణేష్ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గణపతి నవరాత్రుల సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గణేష్ నగర్ కాలనీలో గణనాథుడికి పురోహితుడు గూడ రమేష్ శర్మ పంచామృత అభిషేకం, అర్చన, గణపతి అష్టోత్తర శతనామావళి అనంతరం మహిళలచే అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవి ప్రతిమకు పూలు,పండ్లు, తమలపాకులు, కుడుకలు, గాజులు, తదితర పూజా సామాగ్రితో అలంకరింపజేసి సహస్ర పారాయణం చేయిస్తూ ఘనంగా సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు మాటేటి శ్రీనివాస్, చెరుకుపల్లి రఘు,నల్ల శ్రీనివాస్ దంపతులు అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ.. మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉన్నదని ఈ కుంకుమతో అమ్మవారిని అర్పించడం విశేష ఫలదాయకమని కుంకుమ యొక్క విశిష్టతను తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ బాధ్యులు భూమేష్ కుమార్, శ్రీరాములు, హరి కిషన్, రాజు, లింగయ్య, యాదగిరి, రమేష్, అశోక్, సమ్మయ్య, సంపత్, శంకరయ్య, వెంకటేశం, నవీన్, సతీష్, రవీందర్ పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.




## టూరిజంతో యూవతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి

**జిల్లా టూరిజం అధికారి శివాజీ**

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 13: ఏవివి జూనియర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యూవత కు టూరిజం మరియు ఉపాధి అవకాశాలపై సదస్సు నిర్వహించరు. అలాగే ఏవివి "యువ టూరిజం క్లబ్ "ఏర్పాటు చేయడం జరిగినది. ఇంచార్జి ప్రిన్సిపాల్ డా ఎస్.అనిత అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా టూరిజం అధికారి శివాజీ మాట్లాడుతూ ఏవివి "యువ టూరిజం క్లబ్" ఏర్పాటు చేస్తూ టూరిజం తో ఎన్నో ఉపాధి అవకాశాలు స్థానికులకు లభిస్తాయని వాలంటీర్స్ ఈ రంగాన్ని తమ కెరీర్ గా మలుచుకొని ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆతిధ్యరంగము, ఏకో టూరిజం ,స్పోర్ట్స్ టూరిజం, మెడికల్ టూరిజం, హెరిటేజ్ అండ్ కల్చర్ టూరిజము ఇలా ఎన్నో రకాల టూరిజం ఉన్నాయని దీని ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి తెలుస్తాయని మునుముందు ఈ రంగం ఇతర రంగాలతో పోటీ పడుతుందని భారత ప్రభుత్వము 2028 వరకు ఒక కోటి 40 లక్షల ఉద్యోగాలు కల్పనగా కృషి చేస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితిలో ఉండాలని శివాజీ కోరారు. అలాగే మరొక అతిథి డాక్టర్ వంశీ టూరిజం డిపార్ట్మెంట్ వారు మాట్లాడుతూ టూరిజం రంగంలో ఉన్న అవకాశాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ "యువ టూరిజం క్లబ్" ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని తద్వారా ఇతర మిత్రులను టూరిజం రంగంపై అవగాహన కల్పిస్తామని మన భారతీయ సంస్కృతిలో "అతిథిదేవోభవ" అన్న మాటను ప్రతి ఒక్కరూ ఆచరించాలని తద్వారా భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ను ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవ్య శ్రీ, హరిని ,ఫయాజ్, శ్రీ జై ,అసద్, మన్నన్ తదితర సీనియర్ వాలంటీర్లు పాల్గొన్నారని వారు తెలిపారు.

## భారీ వర్షాల వల్ల కలిగిన నష్ట వివరాలను సమర్పించండి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 13: ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టాలకు సంబంధించిన వివరాలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సంబంధిత శాఖల అధికారులతో భారీ వర్షాల వలన కలిగిన నష్టం అంచనాల పై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాకు రూ.3 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. వర్షాల వల్ల కలిగిన నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులను వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు జరిగిన నష్టం వివరాలు, చేయాల్సిన పనులకు ఎన్ని నిధులు అవసరమో తగిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కోరారు. నష్టం జరిగిన ప్రాంతాలలో త్వరగా పనులను ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి జితేందర్ రెడ్డి, టిజి ఈడబ్లు ఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి సారంగం, కలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్ర శేఖర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తనపై ఆరోపణలు అవాస్తవం

**భద్రకాళి దేవాలయం ఈవో శేషు భారతి**




వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 13: భద్రకాళి దేవస్థానం లో భక్తులకు అన్ని విధాలుగా సమస్య లు, ఇబ్బందులు తలెతున్నాయని తను విధి నిర్వహణ లు పట్టించు కోవడం లేదని వచ్చిన ఆరోపణలు నిజం కాదని భద్రకాళి ఈ ఓ శేషు భారతి ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా శు క్రవారం నాడు ఆమె మాట్లాడుతూ దేవాలయంలో భక్తులకు అన్ని సకల సౌకర్యాలు కల్పించడమైనదనీ ఉచిత పార్కింగ్, ఉచిత చెప్పుల స్టాండ్, ఉచిత మంచి నీరు సౌకర్యం (జల ప్రసాదం) రెండు చోట్ల ఏర్పాటు చేయడం జరిగిందని కొబ్బరి నీరును అమ్మడానికి వీలులేదు అని, టెండర్ దారుడిని పిలిచి చెప్పడం జరిగిందని,గతంలో నోటీస్ కూడా ఇవ్వడం జరిగిందని కొబ్బరి కాయ కొట్టిన నీటిని అమ్మితే చర్యలు తీసుకుంటానని తెలపడం జరిగిందని ఆమె చెప్పారు.

ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా తనకి కి పిర్యాదు చేయాలనీ బుట్టలో పూలు పెట్టి అధిక రేట్లకు అమ్ముతున్న విషయం దృష్టికి రాగా, టెండర్ ధర ప్రకారం, భక్తులకు అందుబాటులో ఉన్న రేటు ప్రకారం అమ్మాలని, సంబంధిత టెండర్ దారునికి చెప్పడం జరిగిందని,అక్కడ కూడా బోర్డ్ కూడా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. భక్తులు తెచ్చిన చీరలను కూడ అమ్మవారికి మొక్కిన వెంటనే వారు రిటర్న్ అడిగితే చేస్తామని, లేని యెడల వేలం వేయడం జరుగుతుందని సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూస్తున్నామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. కొందరు కావాలని కక్ష కట్టి తనపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపణలు అన్ని నిరాధారనమైన వని ఎదైనా సమస్య ఉంటే నేరుగా తనని కార్యాలయంలో కలసి పిర్యాదు చేయాలనీ తెలిపారు.



## ట్రాఫిక్ వాలెంటీర్లుగా ట్రాన్స్ జెండర్స్ ముఖ్య మంత్రి ప్రకటనపై డా.కీర్తి కుమార్ హర్షం

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 13: హైదరాబాదులో ట్రాఫిక్ ను స్ట్రీమ్ లైన్ చేయడానికి ట్రాన్స్ జెండర్ లను, ఉపయోగించుకోవాలని హోంగార్డ్ తరహాలో వారికి ఉపాధి కల్పించాలని, ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించడం పై ప్రధానంగా దృష్టి పెట్టాలని శుక్రవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించిన సందర్భంగా ఇట్టి గొప్ప అవకాశం ఇచ్చిన సందర్భంగా వరంగల్ యం జి యం లో గత రెండు సంవత్సరాలనుండి ట్రాన్స్ జెండర్ క్లినిక్ నిర్వహిస్తున్న కో -ఆర్డినేటర్ డా. కీర్తి సతీష్ కుమార్ సిఎం రేవంత్ రెడ్డి కీ తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదా అవకాశన్ని తెలంగాణ లోని ట్రాన్స్ జెండర్లు ప్రతి ఒక్కరు వినియోగించు కోని రాబోయే కాలంలో ఉత్తమ సేవలు అందించి ప్రజల్లో గుర్తింపు పొందాలని డా. కీర్తి కుమార్ ఆశించారు.



## రాజన్న ఆలయ ఉద్యోగులకు పదోన్నతి

వేములవాడ, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే) రాజన్న ఆలయంలో రికార్డ్ అసిస్టెంట్ లు గా విధులు నిర్వహిస్తున్న నరాల రాజు,పోల్సాని రాజు ,రాకేష్ ,గుడిపల్లి రమణ,మేకల వెంకటేష్ ,కనకదుర్గ లకు జూనియర్ అసిస్టెంట్ గా ఈ రోజు ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి చేతుల మీదుగా పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈ ఓలు శ్రవణ్ ,శ్రీనివాస్ లతో పాటుగా పర్యవేక్షకులు పూజిత , కూరగాయల శ్రీనివాస్, పురాణం వంశీ ఉన్నారు.



## గణేష్ నిమజ్జనోత్సవం మీలాద్ ఉన్ నబి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే)ణేష్ నిమజ్జనం, మిలాద్ ఉల్ నబీ పండుగల నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు అధికారులకు, పోలీసులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. పండుగల నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఎలాంటి అపశ్రుతులు తావులేకుండా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం మీలాద్ ఉన్ నబి వేడుకలు ను జరుపుకోవాలని కోరారు. ఎలాంటి వదంతులను నమ్మవద్దని, పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. నిమజ్జన ఉత్సవం సాఫీగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ మేరకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి అని , అన్నారు. శాంతి కమిటీ సభ్యులు పరస్పరం సహకరించుకోవడం అభినందించ దగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ... పరస్పర సహకారంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని, అధికారులకు అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, డి ఆర్ ఓ పవన్ కుమార్ ఆర్డీవో మహేశ్వర్, శాంతి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీతారాం ఏచూరి కి సిఐటియు ఘన నివాళులు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-13(వాయిస్ టుడే): కమ్యూనిస్టు దిగ్గజం కార్మిక వర్గ నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి గురువారం అనారోగ్యం తో మృతిచెందగా వారి చిత్రపటానికి సిఐటియు సుల్తానాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో గొల్లపల్లి గోడౌన్స్ వద్ద ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే ప్రజా పోరాటాల్లో రాటుదేలారని, అనంతరం కమ్యూనిస్టు ఉద్యమంలో చేరి అనేక పోరాటాలకు నాయకత్వం వహించి, అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలతో సంబంధాలు నెలకొల్పిన నాయకులు, సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారని, భారత దేశంలో దోపిడి రహిత సమ సమాజం కోసం నిరంతరం శ్రమించారని అన్నారు.లౌకికతత్వాన్ని, రాజ్యాంగాన్ని,ఫెడరలిజన్ని కాపాడడానికి జరిగిన పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని, చివరి శ్వాస వరకు శ్రామిక ప్రజల విముక్తి కోసం పోరాడారని అన్నారు. వారి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి. శ్రామిక ప్రజలకు, కార్మిక వర్గ పోరాటాలకు తీరనిలోటని అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి కి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సుల్తానాబాద్ మండల కమిటీ కన్వీనర్ తాండ్ర అంజయ్య, వివిధ సంఘాల నాయకులు గుమస్తాల సంఘం అధ్యక్షులు,మాతంగి రాజమల్లు, లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు, పోగుల తిరుపతి, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నౌండ్ల బ్రహ్మచారి, తిరుపతి రెడ్డి, సాదిక్, రఫీక్. కిరణ్. వీరస్వామి. వాజిద్ బేగ్. రాజేశం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-13(వాయిస్ టుడే): పేద పీడిత ప్రజల ఆశాజ్యోతి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి పబ్బ శ్రీనివాస్ పబ్బ వెంకటేష్ ల కుటుంబ సభ్యులకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు.ఇరవై ఐదు కిలోల బియ్యం తాళ్ల పెల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, ఆర్ కృష్ణయ్య బీసీల ఉన్నతి కోసం చేసిన సేవలను కొనియాడుతూ రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో బీసీ కుటుంబాలకు తోడుగా నీడగా ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. మా ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా సేవలందిస్తూ ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం శివగౌడ్, ఇల్లందుల శ్రీనివాస్, వడ్లకొండ శశివర్ధన్, భోగ శ్రీకాంత్, భోగ సాయి,మద్దెల సతీష్, ఇల్లందుల అశోక్, తాండ్ర కిరణ్, తదితరులు పాల్గొన్నారు..



## యుద్ధ ప్రాతిపదికన చెరువుల మరమ్మతులు

తొర్రూరు, సెప్టెంబర్ 13 వాయిస్ టుడే : యుద్ధ ప్రాతిపదికన చెరువుల మరమ్మతులు చేపడుతున్నామని నీటిపారుదల శాఖ ఎస్ ఈ ఆర్ సుధీర్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు కరకట్ట బలహీనంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. చేపట్టిన పనులను ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ల ఆదేశాల మేరకు మండలంలోని వెలికట్ట, మాటేడు, హరిపిరాల చెరువుల కరకట్టల తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ చెరువు కరకట్ట బలంగా ఉంటే భూగర్భ జలాల వృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల చెరువుల కరకట్టలు బలహీనంగా మారితే వాటికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టామని తెలిపారు. తొర్రూరు మండలంలోని వెలికట్ట, హరిపిరాల, మాటేడు గ్రామాల్లోని చెరువుల్లో తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. చెరువు కట్టలు తెగితే విలువైన నీరు వాగులు, వంకల పాలవుతుందని తెలిపారు. చెరువు కట్టలను శాస్త్రీయంగా బలోపేతం చేస్తామని, చెరువులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి చెరువులు నిండుకుండను తలపిస్తున్నాయని, చెరువులు మత్తడి దూకుతూనే ఉన్నా.. ఎక్కడా కరకట్టకు ఇబ్బంది కలుగలేదన్నారు. దీంతో ఆయకట్టు రైతులు ఆనందంతో వ్యవసాయం చేసుకుంటూ దండిగా వరి ధాన్యాన్ని పండిస్తున్నారన్నారు. మండలంలోని చెరువు కరకట్టల బలోపేతం కోసం శాశ్వత పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో ఈ ఈ ఆర్ రమేష్ బాబు, డీ ఈ సునీల్ కుమార్, ఏ ఈ శ్రీనివాస రావు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, పార్టీ నాయకులు కొమ్ము సోమన్న, కొమ్ము ప్రభాకర్, లష్కర్ వెంకన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వినాయక మంటపాల్లో ఊపందుకున్న అన్నదానాలు కుంకుమ పూజలు

వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13 : వినాయక నవరాత్రోత్సవాలలో భాగంగా సోమవారం వినాయక నిమజ్జన కార్యక్రమం ఉన్నందున ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వైశ్య సంక్షేమ సంఘం, గౌడ్ సంక్షేమ సంఘం, పద్మశాలి సేవా సంఘం, ఆవుసుల సంక్షేమ సంఘం, శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానాలు కుంకుమ పూజల కార్యక్రమాలు ప్రత్యేక పూజలతో ఊపందుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకుల ఆహ్వానం మేరకు వినాయక మంటపాలను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, గుండాడి రాంరెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్ నంది కిషన్ గంట కార్తీక్ గౌడ్, పందిల్ల లింగం గౌడ్ బుచ్చిలింగి సంతోష్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడు, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, చెట్కూరి కృష్ణమూర్తి గౌడు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆగయ్య ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, మాజీ ఏఎంసి చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, మాజీ డైరెక్టర్ ఎలగందుల నరసింహులు బిజెపి పార్టీ నాయకులు తదితరులు వినాయక మంటపాలకు వెళ్లి దర్శించుకున్నారు.

## వినాయక మంటపాల్లో ఊపందుకున్న అన్నదానాలు, కుంకుమ పూజలు

వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 13 : వినాయక నవరాత్రోత్సవాలలో భాగంగా సోమవారం వినాయక నిమజ్జన కార్యక్రమం ఉన్నందున ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వైశ్య సంక్షేమ సంఘం, గౌడ్ సంక్షేమ సంఘం, పద్మశాలి సేవా సంఘం, ఆవుసుల సంక్షేమ సంఘం, శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానాలు కుంకుమ పూజల కార్యక్రమాలు ప్రత్యేక పూజలతో ఊపందుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకుల ఆహ్వానం మేరకు వినాయక మంటపాలను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, గుండాడి రాంరెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్ నంది కిషన్ గంట కార్తీక్ గౌడ్, పందిల్ల లింగం గౌడ్ బుచ్చిలింగి సంతోష్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడు, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, చెట్కూరి కృష్ణమూర్తి గౌడు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆగయ్య ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, మాజీ ఏఎంసి చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, మాజీ డైరెక్టర్ ఎలగందుల నరసింహులు బిజెపి పార్టీ నాయకులు తదితరులు వినాయక మంటపాలకు వెళ్లి దర్శించుకున్నారు.

## సహారా యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

రుద్రంగి మండల కేంద్రంలోని సహారా యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ. వినాయక చవితి సందర్భంగా ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగా ప్రతిరోజు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తూ ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహారా యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలతోపాటు వైద్య శిబిరాలు అభినందనీయం

**గ్రామాలు ఆరోగ్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం.**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**జిల్లా పోలీసు శాఖ ఆద్వర్యంలో మానాలలో ఉచిత వైద్య శిబిరం**



వాయిస్ టుడే ప్రతినిధి రుద్రంగి, సెప్టెంబర్ 13: పోలీసుల ఆద్వర్యంలో శాంతి భద్రతల సేవలు అందించడంతో పాటు వైద్య శిబిరాలు అభినందనీయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కొనియాడారు. రుద్రంగి మండలం మానాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆరోగ్య శాఖ,అశ్విని హాస్పిటల్ ,రెనే హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై శుక్రవారం ప్రారంభించారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి రుద్రంగి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజల నుండి వచ్చిన సుమారు 800 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. మారుమూల గ్రామ ప్రజలకు మేము ఉన్నాం అంటూ భరోసా కల్పిస్తూ వారికి సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అభినందనియమని కొనియాడారు.

గ్రామాలు ఆరోగ్యం ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, మారుముల ప్రాంతం మైన మానాల చుట్టూ ప్రక్కల గ్రామాలకు గతంలో ఏదైనా సమస్య తలెత్తుతే ఒకక్కారు ఇద్దరు తప్ప ఎవరు రని పరిస్థితి నుండి ప్రస్తుతం మేము ఉన్నాం అంటూ మానాల చుట్టుపక్కల గ్రామాలు భరోసా జిల్లా అధికార యంత్రాంగం కల్పించిందని వివరించారు.

పోలీస్ శాఖ అనగానే శాంతి భద్రతల పరిరక్షణ ఒక్కటే తప్ప ఇతరత్రా సమస్యలు దూరంగా ఉంటుందని అనే ముద్ర నుండి సామాజిక రుగ్మతలు రూపుమముతూ ఏదైనా సమస్యలు తలెత్తుతే మేము ఉన్నాం అంటూ సామాజిక సేవకులు అందిస్తు జిల్లా ప్రజలకు భరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలోని జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మానాల గ్రామంతో చిన్నప్పటి నుండి మంచి అనుబంధం ఉందని, మానాల చుట్టూ ప్రజల సమస్యలు పరిష్కారంలో బాగంగా ఇక్కడ ఉన్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చక్కటి నిర్ణయమని వివరించారు. త్వరలో రుద్రంగి మండల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ప్రభుత్వ ఉచిత వైద్యం ,విద్య అనే లక్ష్యంతో ముందుకు వెళుతుందన్నారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు.

రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మాట్లాడుతూ... మారుమూల ప్రాంతం అయిన మానాల చుట్టూ ప్రక్కల ప్రజల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. మెగా ఉచిత వైద్య శిబిరాన్నీ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యంగా ఉండటానికి మద్యపాననికి దూరంగా ఉండాలని, ఈ ప్రాంతంలోని ప్రజలకు రక్తహీనత సమస్యలు ఉన్నాయని వాటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించాలన్నారు. అవసరమైతే కరీంనగర్, హైదరాబాద్ ఆసుపత్రికి పంపి ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడారు.. కమ్యూనిటీ పోలీసింగ్ లో మీ కోసం కార్యక్రమంలో భాగంగా మానాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామాల్లో యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పిల్లల నడవడిక తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, గంజాయి కి అలవాటు పడిన వారిని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డి ఆడిక్షన్ సెంటర్ కి పంపించాలని సూచించారు. ఇక్కడ డీఎంహెచ్ఓ వసంతరావు, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, సీఐలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్ఐలు ఉన్నారు.



## ఘనంగా శ్రీ స్వామివారి పవిత్రోత్సవాలు

జంగారెడ్డిగూడెం,సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే) ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మద్ది ఆంజనేయస్వామి దేవస్థానములో పవిత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజు శ్రీ స్వామి వారి పవిత్రోత్సవాల లో భాగంగా శుక్రవారం విష్వక్సేన పూజ, పుణ్యాహావాచనం, అగ్ని ప్రతిష్ట, వాస్తు హెూమము,సూత్ర గ్రహణం, పోషణ, గ్రంధి బంధనం, చతుర్వేద ద్యాయనం, ద్వాదశ సూక్త పారాయణ, ఏతత్ ప్రధాన హెూమములు, నీరాజన మంత్ర పుష్పములు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 6.00 లకు విష్వక్సేన పూజ, పుణ్యాహావాచనం, కుంభపూజ, పవిత్ర అధివాసం, దశ సూక్త పారాయణం, సర్వరక్షకార్దం ఊర్ద్వ చక్ర పూజ, హౌత్రం, ఏతత్ ఏతత్ ప్రధాన హెూమములు, చతుర్వేద ద్యాయనం నీరాజన మంత్ర పుష్పములు జరిగినట్లు జరుగు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

**ఉత్సవాల్లో రేపటి కార్యక్రమాలు..**

14వ తేదీ ఉదయం 6.00 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహావాచనం,సప్త కలశస్నపన, పవిత్ర ఆరోహణ, శాంతి హెూమములు, చతుర్వేద ద్యాయనం నీరాజన మంత్ర పుష్పములు జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలు లో పోషక ఆహారం మాసం కార్యక్రమం



వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పరిధి అంగన్వాడి కేంద్రంలో పోషక ఆహారం మాసం కార్యక్రమం నిర్వహించారు..గర్భిణీలు బాలింతలకు పోషక ఆహారం తీసుకోవాలనీ సూపర్వైజర్ జంగమ్మ వారికి తెలిపారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులను యాదగిరిగుట్ట పీ హెచ్ సీ కేంద్రం కు తీసుకువెళ్ళి డాక్టర్ చే ఆరోగ్య పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎం రమాదేవి, కె శోభారాణి, ఎన్ అనురాధ, పి శోభ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి బార్ అసోసియేషన్ సంతాపం



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 13) కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వర రావు, కోశాధికారి అరకల కరుణాకర్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి దూదిపాల రవి కుమార్, న్యాయవాదులు జె.శివరాం ప్రసాద్, గడిదేసి కాంతయ్య, రమేష్ కుమార్ మక్కడ్, కె.పుల్లయ్య, సీనియర్ న్యాయవాదులు వై.బాబురావు, వి.వి. సుధాకర్ రావు, వి.పురుషుత్తం రావు, ఆర్. విజయ్ కుమార్, జీ. వి.కె. మనోహర్, ఏ.రాం ప్రసాద రావు , జె. గోపి కృష్ణ, దుంద్ర రమేష్, జి. రామ్మూర్తి, అడపాల మహాలక్ష్మీ, న్యాయవాదులు మునిగడప వెంకన్న, కె. మురళీధర్, కె. శ్రీధర్, డి. రాజేందర్, నన్నెబోయిన రాంబాబు, మురళి కృష్ణ, శేషావతారం, బి. మంగిలాల్, మల్లెల ఉషారాణి, రావిలాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు



వాయిస్ టుడే/యా దగిరిగుట్ట: లక్కీ స్టార్ యూత్ అసోసియేషన్ పాత గుండ్లపల్లి లో అన్న దాతలు భువనేశ్వరి నరసింహారావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు ప్రసాదాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

**నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, కార్మిక చట్టాలు అమలు చేయాలి**

**ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి**

**అంగన్వాడి, ఆశ, మిగి డే మీల్ తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**

**సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో పై డిమాండ్ల పరిష్కారానికి ప్రచార ఆందోళన చేపట్టాలి**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఐ ఎఫ్ టి యు జిల్లా జనరల్ బాడీలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు పిలుపు**



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలక పై పోరాడాలని ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపునిచ్చింది. రాజమహేంద్రవరంలో టింబర్ మర్చంట్ హాల్లో ఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐఎఫ్టియు జిల్లా నాయకులు శివ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాస్, జిల్లా నాయకులు నందమూరి దుర్గారావు, కళింగపట్నం అప్పారావు, జి వీరభద్రం, ప్రసాద్, రత్తయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపును అమలు చేయాలని పేర్కొన్నారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమ ను ప్రైవేట్ పరం చేసే ఆలోచన ఉపసంహరించుకోవాలని, రైతాంగ ఉద్యమానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పోలీసులకు అపరిమిత అధికారాలు ఇస్తూ, ప్రజా స్వామిక ఉద్యమాలను అణిచివేసే కొత్తగా తీసుకువచ్చిన బిఎన్ఎస్, బిఎన్ఎస్ఎస్, బిఎస్ఏ చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత, ఉపాధి భద్రత కల్పించాలని, ప్రతి కార్మికునికి నెలకు 26 వేల రూపాయలు జీతం చెల్లించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అంగన్వాడి, ఆశ, మిగి డే మిల్స్ తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జిల్లాలో ఎల్పిజి గ్యాస్ కంపెనీలలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని, కార్మికులు శ్రమ దోపిడీకి, వేతన దోపిడీకి గురవుతున్నారని, కనీసం వారికి అపాయింట్మెంట్ ఆర్డర్స్, గుర్తింపు కార్డులు, యూనిఫామ్ ఇవ్వడంలేదని, కార్మికులు యూనియన్ పెట్టుకుంటే ఉద్యోగం నుండి తొలగిస్తున్నారని, అటువంటి యాజమాన్యాలపై లేబర్ అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్యాస్ కంపెనీలో కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాడ్యుటి అమలు చేయాలని, పండగ సెలవులు, జాతీయ సెలవులు, వారంతపు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ నుండి అక్టోబర్ నెలాఖరు వరకు పై డిమాండ్ల సాధన కోసం ప్రచార ఆందోళన చేపట్టాలని ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపునిచ్చిందని, ఆ పిలుపుని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్

**జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ ఒకటవ తేదీ వరకు పక్షం రోజులపాటు "స్వచ్ఛత హి సేవ' కార్యక్రమాలు..**

**యువతను భాగస్వామ్యంతో విజయవంతం చేద్దాం..**

**స్వచ్ఛత హి సేవా కార్యక్రమం మన కార్యాలయం నుంచే నిర్వహించుకుద్దాం..**

**వ్యర్థాల నుంచి వినూత్నమైన ఆవిష్కరణలు చేపట్టాలి..**

**శానిటేషన్ డ్రైవ్ ద్వారా ఒక సందేశం ఇవ్వాలి..**

**ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి..**

**ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యంతో ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి..**




రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): 'స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1 వరకు పక్షం రోజులు ప్రజలు,ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు పి ప్రశాంతి స్పష్టం చేశారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి స్వచ్ఛత హి సేవా 2024 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమం ప్రజల భాగస్వామ్యం - అవగాహన , సంపూర్ణ భాగస్వామ్యం , ఆరోగ్య పరీక్షలు - సామాజిక భద్రత కల్పించడం కోసం స్థానిక సంస్థలు, సమన్వయ శాఖలతో మూడు అంశాలతో కూడి కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. పదిహేను రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చెయ్యాలన్నారు. ఏరోజు ఏ కార్యక్రమం చేపట్టాలో రోజూ వారీగా లక్ష్యాలను ఇవ్వడం జరిగిందని, ఆమేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాల్సి ఉంటుందన్నారు. నిరుపయోగంగా ఉన్న ఫర్నిచర్ ఉపయోగం లోనికి తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. స్వచ్ఛత కార్యక్రమం లో మన ఆఫీసు నుంచే పరిశుభ్రత డ్రైవ్ ప్రారంభిద్దాం,ఆదర్శంగా ఉందామని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. శానిటేషన్ డ్రైవ్ ద్వారా ఒక సందేశం ఇవ్వడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలని కలెక్టరు ప్రశాంతి స్పష్టం చేశారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షేడ్స్ పునర్ వ్యవస్థీకరణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. వాటిని ఆహాల్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం జిల్లా స్థాయి అధికారులతో శాఖలు వారీగా ప్రణాళికల పై అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం రోజువారి చేపట్టవలసిన కార్యక్రమాలు కలెక్టర్ వివరించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.



## అన్నదానం చేయడంలో తోట అశోక్ జ్యోతి దంపతుల దిట్ట

వేములపల్లి సెప్టెంబర్ 13 (వాయిస్ టు డే): అన్నమో పరబ్రహ్మ స్వరూపం అన్న నానుడిని వంట చిక్కించుకున్న దంపతులే తోట అశోక్ జ్యోతి లు, నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్ పి క్యాంపుకు చెందిన ఆదర్శ దంపతులైన తోట అశోక్ జ్యోతిలు వీరి కుటుంబం భక్తి సేవలో నిరంతరం మునిగి తేలుతుంటారు. ప్రతి ఏటా అయ్యప్ప స్వామి మాల ధరించి పూజలు జరుపుతుంటారు. ఇలాంటి భక్తి శ్రద్ధలు కలిగినటువంటి అశోక్ జ్యోతి దంపతులు గత రెండు సంవత్సరాలుగా వినాయక చవితి పండగ ను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం చేపడుతున్నారు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపులో చత్రపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి పండుగ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అన్నదాన ప్రధాతలైన తోట అశోక్ జ్యోతి దంపతులు మాట్లాడుతూ దేవుని కృప వలన బేకరీ వ్యాపారం నడుపుకుంటూ జీవనం గడుపుతున్నాము వ్యాపారంలో వచ్చిన లాభాలను దృష్టిలో పెట్టుకొని సహాయం చేయాలని ఆలోచన తో అన్నదానం చేయాలని నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు.

## చుంచనకోటగ్రామం ఎస్సీ కాలనీలో విగ్నేశ్వర్ పూజా కార్యక్రమం



వాయిస్ టుడే సెప్టెంబర్ 13 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా చేర్యాల మండల్ చుంచనకోట గ్రామంలో వినాయక చవితి మొదలుకొని నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగం చేర్యాల మండల్ చుంచనకోట గ్రామంలో గణపతుల మండపాల్లో ఘనంగా పూజలు అందుకుంటున్నారు. పూజ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా వి జె ఎస్ సి కన్వీనర్ సుతారి రమేష్ గొర్రె భరత్ కుమార్ ఎర్ర ప్రవీణ్ కుమార్ పాల్గొని గణపయ్యకు మంగళారతులు పువ్వులు కొబ్బరికాయలు నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అమ్మవారిని దర్శించుకున్న గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి



వాయిస్ టుడే సెప్టెంబర్ 13 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ మండల పరిధిలోని తిగుల్ నర్సాపూర్ గ్రామంలోని శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి తో కలిసి గజ్వేల్ మార్కెట్ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి లను తీగుల్ నర్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రజిత రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పనుగంటి రాజు. జనార్దన్ రెడ్డి భూముల మల్లయ్య గడ్డం బిక్షపతి బీరయ్య వరిమడ్ల బిక్షపతి గడ్డం రాజు రమేష్ శీను తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థికి జె. సి. ఐ.ప్రతిభా పురస్కార్..

నెల్లూరు, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే): జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చూపిస్తున్న విద్యార్థికి అందించే ప్రతిభా పురస్కారం అవార్డు ఈ సంవత్సరం ఆర్ ఎస్ ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న మానురాజ్ ను వరించింది. క్లబ్ అధ్యక్షుడు రాం మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ బాబు చేతుల మీదుగా మనురాజ్ ఈ సర్టిఫికెట్,బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాం మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాల లోపు వారు జూనియర్ జేసీ సభ్యత్వం తీసుకోవచ్చని జె సి ఐ అనేది శిక్షణ నిచ్చే సంస్థ అని ఇది వంద సంవత్సరాలకు పైగా ఉందని ఇండియాలో ఇది ప్రారంభించి 75 సంవత్సరాలు అవుతోంది అని తెలిపారు.తమ పాఠశాల విద్యార్థికి ఈ అవార్డు రావడం తమకు ఎంతో గర్వంగా ఉన్నదని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు, మురిగిపూడి ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షుడు హరీష్,ఉపాధ్యక్షుడు కుశ్వంత్, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు. అవార్డు అందుకున్న విద్యార్థి మనురాజ్ పలువురు అభినందించారు.





## శ్రీరామ్ నగర్‌లో ఘనంగా గణపతి ఉత్సవాలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట పరిధి శ్రీరామ్ నగర్ మహిళలు ఘనంగా గణపతి ఉత్స వాలు జరిగాయి. శ్రీరామ్ నగర్ స్థానిక విఘ్నేశ్వరునికి మహిళలు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు స్వామికి సమర్పించి హారతి నివేదన చేశారు. స్వామివారిని స్మరిస్తూ భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అన్ని రకాల పూసలతో గణపతి అపురూప చిత్రం

**భక్తితో చిత్రించి ఆవిష్కరించిన రామకోటి రామరాజు**



వాయిస్ టుడే సెప్టెంబర్ 13 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ): వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా అన్ని రకాల పూసలను వినియోగించి అత్య అద్భుతంగా గణనాథుని చిత్రాన్ని చిత్రించి శుక్రవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరున్ని 9రోజుల పాటు భక్తులు భక్తి శ్రద్దలతో వేడుకుంటారన్నారు. భక్తితో భగవంతుని చిత్రాలు ఎన్నో చిత్రించానని భగవంతుని ఆశీషులు ఉంటే సాధించనిది ప్రపంచంలో ఏదీ లేదన్నారు.

## హుస్నాబాద్ పట్టణంలో హైవే రోడ్లపై ఇష్టారాజ్యంగా విద్యుత్ స్తంభాలు



**అక్రమంగా వేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించి సవరించాలి**

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 14 హుస్నాబాద్ ప్రతినిధి: హుస్నాబాద్ పట్టణం సిద్దిపేట రోడ్డు లో ఉన్న అయిలేని సుభాషిణికి చెందిన ఇంటి స్థలంలో యాజమాని అనుమతి లేకుండానే హైవే నిర్మాణం పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా విద్యుత్ స్తంభాలు వెస్తున్నారని విద్యుత్ శాఖ ఏఈ,ఏడిఈలకు ఫిర్యాదు చేసిన ఏమాత్రం స్పందించడం లేదని అయిలేని సుహాసిని ఆవేధన వ్యక్తం చేశారు. స్థలం యాజమాని అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలు వేయడం నిలిపివేసి అక్రమంగా పాతిక విద్యుత్ స్తంభాలను తోలగించి ఇంటి యాజమానులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని అయిలేని సుహాసిని అయిలేని మల్లారెడ్డి విద్యుత్ శాఖ అధికారులను కోరారు.

## చాణక్య డిగ్రీ కళాశాలలో హెచ్. ఐ. వి /ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సు




నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 12: నిర్మల్ జిల్లా చాణక్య డిగ్రీ కళాశాల లో హెచ్. ఐ. వి / ఎయిడ్స్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు . కళాశాల ప్రిన్సిపాల్ బద్రి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి నాలుగు విధాలుగా మాత్రమే సోకుతుంది హెచ్. ఐ. వి సోకిన వ్యక్తులతో కండోమ్ లేకుండా సెక్స్ లొ పాల్గొనడం ద్వారా .హెచ్ఐవి తో సూదులు, సిరంజీలు వాడడం ద్వారా. హెచ్ఐవి తో కలుషితమైన రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా హెచ్ఐ వి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు వ్యాప్తి చెందుతుదాని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కోఆర్డినేటర్ ఎల్లేష్.సాక్స్ కోఆర్డినేటర్ సుదర్శన్ టీబి క్షయ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ మేనేజర్ శ్రీనివాస్ మరియు అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి నర్సయ్య. గంగాధర్ నవీన్. సోమేశ్. శ్రీనివాస్. వంశీ.రాజు. సుధాకర్ చంద్రవసు రాజేందర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి ఖబర్దార్

**కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే తడాఖా చూపిస్తాం...**

**నీకు పాడే కట్టే రోజులు తొందర్లోనే ఉన్నది**

**మహిళలను కించపరిచేలా మరోసారి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను మీరు చీరే గాజులు ఇచ్చి చేర్పించుకున్నారా**

**ఇకనైనా బ్రోకర్ చీటర్ పనులు మానుకోవాలి**

**హద్దు మీరి ప్రవర్తిస్తున్న బీఆర్ఎస్ నాయకులు**

**కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు**



వాయిస్ టుడే సెప్టెంబర్ 13( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ): సిద్దిపేట్ జిల్లా కొండపాక మండలము తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న కౌశిక్ రెడ్డి జాగ్రత్తగా ఉండాలని మరోసారి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తగిన మూల్యం చెల్లించుగాక తప్పదని ఖబర్దార్ అంటూ కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు హెచ్చరించారు. వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండపాక మండల అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ పట్టుమని శాసన సభ్యుడిగా ఎన్నిక అయ్యి హుందాగా వ్యవహారించాల్సింది పోయి ఏడాది కాకుండానే రాష్ట్రంలో రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్న కౌశిక్ రెడ్డి అవగాహన లేమితో మాట్లాడుతున్నాడని అన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ లో చేర్పించుకున్నప్పుడు చీరలు గాజులు ఇచ్చి చేర్పించుకున్నారా అని అన్నారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి ప్రవర్తించాడని రాష్ట్ర మహిళలు ఆయనను తగిన బుద్ధి చెప్తారని అన్నారు. రాష్ట్ర ప్రజలు వీరు చేసిన అరాచకాల వల్లనే ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన ఇంకా సిగ్గు రావడంలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న పథకాలను వచ్చి ఎమ్మెల్యేలు. నియోజకవర్గాలను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మీలాగా డబ్బులు ఆశ చేర్పించుకోవడంలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కౌశిక్ రెడ్డి పదవి వ్యామోహంతో కాంగ్రెస్ పార్టీ రహస్యాలన్నీ కేసీఆర్ కు చెప్పాడని అందుకే కెసిఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో జీర్ణించుకోలేక కౌశిక్ రెడ్డి పిచ్చికుక్కలాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జోలికొస్తే ఊరుకోభోమని సీఎం రేవంత్ రెడ్డి మంత్రాలను ఎమ్మెల్యేలను ఏమైనా అంటే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న హరీష్ రావు పిచ్చికుక్కలాగా వ్యవహరిస్తున్న కౌశిక్ రెడ్డిని మందలించాల్సింది పోయి ఆయనతోపాటు లా అండ్ ఆర్డర్ దెబ్బతినేలా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. ఇలాగే వ్యవహరిస్తే కౌశిక్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు పాడెగడతారని అన్నారు. హద్దు మీరి ప్రవర్తిస్తున్న బీఆరెస్ నాయకులను పోలీసులు అదుపులో పెట్టాలని రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు.



## పార్టీ కార్యకర్తలను ప్రజలను కలవనివ్వరా

### పోలీసుల నిర్బంధంలో దాస్యం వినయ్ భాస్కర్

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: పార్టీ ఫిరాయింపులు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడి, మాజీ మంత్రులు అరెస్టులు, నిర్బంధాలు, వారి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా ధర్నా చేయడానికి సిద్దమైన మాజీ ప్రభుత్వ ఛీఫ్ విప్ హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ను పోలీసులు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్భందించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న క్రమంలో వినయ్ భాస్కర్ ను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, ప్రజలను కలవనివ్వరా అని పోలీసులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలోకి వచ్చేవారి వివరాలు ఎందుకు తీసుకుంటున్నారని, పార్టీ కార్యాలయం గేట్లను ఎందుకు మూసివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కొద్ది సేపు పోలీసులకు, పార్టీ శ్రేణులకు వాగ్వాదం జరిగింది. అనంతరం వినయ్ భాస్కర్ భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలతో, నాయకులతో సమాలోచన చేశారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ



ముదిగొండ మండలం సెప్టెంబర్ 13 వాయిస్ టుడే: ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలోని నియర్ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ సెంటర్లో గణపతి నవరాత్రి ఉత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏడవ రోజు అయిన శుక్రవారం నాడు జరిగిన విశేష పూజలో సారంగి సతీష్ భవాని దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మిగడ శ్రీను,పాశం శ్రీను,పగడాల నరసింహారావు, రామలింగం రమేష్, రవి,దారపల్లి వెంకట్, లాలు, కాసిం, నవీన్, వెంకటేష్ పూజానంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా సారంగి సతీష్ మాట్లాడుతూ ప్రకృతి ప్రతిరూపమే వినాయక రూపమని, ప్రకృతిలోని మట్టి ద్వారా తయారుచేసిన గణపతి రూపంలో మళ్లీ ప్రకృతిలోనే నీటిలో నిమజ్జనం చేస్తున్నామని, ఇందులోనే నిగూఢమైన ఆధ్యాత్మికత దాగున్నదని, ప్రకృతిని పరిసర ప్రాంతాలను, స్నేహితులను బంధువులను, సాటి మనుషులను కులాలు, మతాలు రాజకీయాలకతీతంగా ప్రేమించాలని పిలుపునిచ్చారు. గతంలో 1893లో మహారాష్ట్రలో ని పూణేలో గణేష్ నవరాత్రుల మండపాలు స్వాతంత్ర పోరాట యోధుడు గోపాలకృష్ణ గోఖలే ఆధ్వర్యంలో నాటి పాలకులైన బ్రిటిష్ వారిని పారిద్రోలటానికి యువతను ఐక్యం చేయడానికి, పోరాట స్ఫూర్తి కలిగించడానికి ప్రారంభించడం జరిగిందని, ఈరోజు ప్రతి ఊరిలో ప్రతి వీధిలో వినాయకుడు విశేష పూజలు అందుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో,విశేష పూజలో వేలాది మంది పాల్గొని తమ భక్తీ ప్రపత్తులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని రమేష్ బాబు. మీగడ శ్రీను .మెకానిక్ గంగాధర్, కింగ్ గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ, మరియు తదితరులు పాల్గొన్నారు.



## సుదీర్ఘ కాల సమస్య - సుగుమం చేసిన నేత

### చరిత్ర తిరగరసిన రాజేంద్రుడు

### అవధులు లేని అభిమానాన్ని చురగొన్న ఎమ్మెల్యే నాయిని

వాయిస్ టుడే, హనుమకొండ: మా ఆపద మీదనుకోని – అండగా నిలిచి చిరకాల కోరిక నయీం నగర్ బ్రిడ్జి నిర్మాణం పట్ల వ్యాపార వర్గాల శ్రేణులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి తమ కృతజ్ఞతను వినూత్నంగా చాటుకున్నారు. శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి తమ కృతజ్ఞతాభావాన్ని చాటుకుంటూ చవాన్ వేణు ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తా వ్యాపార వర్గాల శ్రేణులు %జూ% రెడ్డి కాంప్లెక్స్ ఆవరణలో పూలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వ్యాపార వర్గాల వారు మాట్లాడుతూ గత పాలకుల అలసత్వం అని తెలిసి కూడా ఏ ఒక్కరోజు ప్రస్తావించని నాయకుడు రాజేందర్ రెడ్డి అన్నారు. పెద్దమోరి సమస్య పరిష్కరించాలని మేము ఏ ఒక్కరు కూడా ఎమ్మెల్యే దృష్టికి ఎన్నికల ముందు తీసుకు వెళ్లలేదు, సాకులు వెతుకులాడుకొని సమస్యలను పక్కనపెట్టి కాలయాపన చేసిన రాజకీయ నాయకులు ఎందరినో చూశాం, నయీం నగర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు అన్యక్రాంతానికి గురైన స్థలాలను వెనక్కి తీసుకొచ్చిన ఏకైక నాయకుడు రాజేందర్ రెడ్డి అని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వర్షాకాల వరదలలో కొట్టుమిట్టాడే చాలా ప్రాంతాలకు చరిత్రలో నిలిచిపోయే ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించిన నేతకు ఈ సన్మానం చాలా చిన్నదని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనతి కాలంలో మహోత్తర అభివృద్ధి చేసిన ఏకైక నాయకుడని కొనియాడారు. రానున్న రోజులో ఎమ్మెల్యే నాయిని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వాణిజ్య వ్యాపార వర్గాలకు మహానగర ప్రజలకు మేలు చేయాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో వ్యాపారులు %జూ% రెడ్డి కాంప్లెక్స్ అధ్యక్షులు తంగళ్లపల్లి గిరిధర్, బట్టల వ్యాపార తరపున జమంజోతి రాజు, శ్రీను, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు లింగమూర్తి, పన్నాల ఆదిత్య మూర్తి, లక్కం రాజు, టైలర్స్ అసోసియేషన్ తరపున ఓంకార్ మరిన్ని వ్యాపార సంస్థల నేతలు ఉన్నారు.

# విద్యార్థినులతో విద్యార్థినిగా..

**జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో కలెక్టర్ రాత్రి బస**

**విద్యార్థినులతో కలిసి వాలీబాల్.. అల్పాహారం, భోజనం**

**విద్యార్థినులతో గడపడం చాలా సంతోషంగా ఉంది**

**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: జిల్లాలోని కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిభా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల నందు గురువారం రాత్రి బస చేశారు. అనంతరం శుక్రవారం ఉదయం విద్యార్థినులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాఠశాల మైదానంలో రన్నింగ్, వార్మప్, మెడిటేషన్ చేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కలెక్టర్ వాలీబాల్, షటిల్ ఆడి విద్యార్థినుల్లో ఉత్సాహాన్ని నింపారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయినులు, విద్యార్థినులతో కలిసి కలెక్టర్ మొక్కను నాటారు. విద్యార్థులకు ఉదయం అందించే అల్పాహారంలో భాగంగా కలెక్టర్ విద్యార్థినులతో కలిసి రాగి జావా, టిఫిన్ చేశారు. డైనింగ్ హాల్ కు సంబంధించిన రిజిస్టర్స్, ఫుడ్ మెనూ, మెడికల్, తదితర రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం స్థానిక మీడియా ప్రతినిధులతో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు వసతుల కల్పన, వారికి అందించే ఫుడ్ మెనూ స్వయంగా పర్యవేక్షించేందుకు రాత్రి బస చేయడంతో పాటు వారి రోజువారి దినచర్య ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు రాత్రి బస చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

గురువారం కమలాపూర్ గ్రామంలో మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థునులతో మాట్లాడి రోజువారి దినచర్య లో భాగంగా మెనూ, వసతి, పుస్తకాలు, దుస్తుల గురించి అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఫుడ్ విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. విద్యార్థినులు కూడ తమకు మంచి భోజనం అందిస్తున్నారని, విద్యా విధానం చాలా బాగుందని విద్యార్థినులు తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు. కాగా స్కూల్, కాలేజీ కు ఏమైనా అవసరం ఉన్నాయా అని కలెక్టర్ అడుగగా విద్యార్థినులు బెంచీలు, కాంపౌండ్ వాల్ తదితర మరమ్మతుల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపల్ ను కోరారు. విద్యార్థినులతో ఒకరోజు గడపడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్, ప్రిన్సిపల్ సౌజన్య, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణవేణి, పీఈటీ సంగీత, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో శ్రీ నూకాలమ్మ దర్శనం

**అమ్మవారి రజిత వస్త్రానికి భక్తులు వెండి వితరణ**

**శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు**

**దేవస్థానంలో మంగళవారం 67వ చండీహోమం**



జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే) ఏలూరు జిల్లా,జంగారెడ్డిగూడెం పట్టణ ఇలవేల్పు దేవతగా వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మ వారు శుక్రవారం సందర్భంగా భక్తులకు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ కళ్యాణకళా వేదిక వద్ద ఉత్సవమూర్తికి పంచామృతాలు, పుణ్య నదీజలాలు మరియు వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం చేశారు. మూల విరాట్ కు ఏకాదశ హారతి పూజలు, వేదదర్బారు సేవ, చతుర్వేద స్వస్తి , నీరాజన మహామంత్ర పుష్పం మరియు సాయం సంధ్యా హారతి పూజలు అర్చక స్వాములు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మ వారి వెండి చీర తయారీకి తల్లాడి సత్తిబాబు కనకదుర్గ దంపతులు 50 తులాల వెండిని అందజేసారని తెలిపారు. ఈ నెల 17వ తేది మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుండి లోకకళ్యాణార్థం 67వ చండీ హోమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చండీ హోమంలో పాల్గొన దలచిన భక్తులు ఆలయ కార్యాలయంలో పేర్లు నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మహిళలు , రైతులు,తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ నూకాంబిక సేవా బృందం సభ్యులు మరియు గ్రామ భక్త మహా జనులు పాల్గొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా అన్ని ఏర్పాట్లు చేసి ప్రసాద వితరణ చేసినట్లు ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలిపారు.



## బిఆర్ఎస్ నేతలపై దాడులు పిరికిపందల చర్య

### మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

భద్రాచలం, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే): ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం భద్రాచలం లోని బిఆర్ఎస్ డివిజన్ నాయకులు రావులపల్లి రామ్ ప్రసాద్ నివాసం లో జరిగిన సమావేశం లో రేగా మాట్లాడారు. ఇది అప్రజాస్వామ్య మని, ఇది పిరికిపందల చర్య అని ఆయన పేర్కొన్నారు. వరసగా బి ఆర్ ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధుల పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు చేయడం ఆ పార్టీ దివాలా కోరు తనానికి నిదర్శనం అని అన్నారు. దాడులు చేస్తున్న వారి పైన ఎందుకు చట్టప్రకారం చర్య తీసుకోవడం లేదని రేగా ప్రశ్నించారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలనీ ఆయన డిమాండ్ చేశారు. పథకం ప్రకారం బిఆర్ఎస్ నాయకులపై దాడిచేయడం సిగ్గుమాలిన పని అని అన్నారు. దీనికి కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలనీ ఆయన విమర్శించారు. పది సంవత్సరాలు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ మళ్లీ కాంగ్రెస్ కుట్రలకు బలవుతుందనీ అన్నారు. శాంతి భద్రతలు కాపాడలేని ప్రజాపాలన ఎందుకనీ ప్రశ్నించారు. ఇది రాష్ట్ర భవిషత్ కు మంచిది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న దాడులన్ని సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లోనే జరుగుచున్నాయనీ రేగా కాంతారావు ఆరోపించారు. సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి కోసం పార్టీ మారానని చెపుతున్న ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు నియోజకవర్గ అభివృద్ధికి ఏమి నిధులు తెచ్చారో ప్రజలకు బహిరంగంగా తెలియపరచాలని రేగా కాంతారావు డిమాండు చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, గోడవర్తి నర్సింహమూర్తి, సాగి శ్రీనివాసరాజు, ఆకోజు సునీల్ కుమార్, ఉడత రమేష్, దానియేలు ప్రదీప్, యువరాజు, ఐనాల రామకృష్ణ, ప్రకాష్, అనిల్ నాగరాజు, రాణి, ఏడుకొండలు పాల్గొన్నారు.ం



## కామ్రేడ్ సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

చేవెళ్ల..సెప్టెంబర్ 13(వాయిస్ టుడే)మొయినాబాద్ మండల కేంద్రంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ సిఐటియు మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు యోధుడు సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి కి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా లిలిసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ మొయినాబాద్ మండల ఆధ్యక్షులు మోహన్ రావు మండల అధ్యక్ష కార్యదర్శులు గోపాల్ శేఖర్ లు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఉన్నత కుటుంబంలో పుట్టి పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. తన ప్రసంగంతో పార్లమెంటులో పేదల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లారని వాటిని పరిష్కారం కోసం ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేవారని అన్నారు. ఆయన ఉత్తమ పార్లమెంటేరియన్ గా కూడా అవార్డు పొందారని, అలాంటి వ్యక్తి మరణం పేద ప్రజలకు బడుగు బలహీనవర్గాలకు భారతదేశ రాజకీయాలకు తీరని లోటు అని అన్నారు. విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నుంచి అంచలంచలుగా సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన గొప్ప వ్యక్తి అని అలాంటి వ్యక్తి మరణం కమ్యూనిస్టు అభిమానులు సామాజికవేత్తలు మేధావులు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గోపాల్ ,శేఖర్ ,కోశాధికారి ప్రశాంత్ ఉపాధ్యక్షులు ,శ్రీనివాస్ రెడ్డి సహాయ కార్యదర్శులు చాంద్ పాషా పెద్ద సంఖ్యలో ట్రాన్స్పోర్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పర్యటన



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈనెల 14న తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి శనివారం ఉదయం 8 గంటలకు విజయవాడ లో బయలు దేరి 10.40 కి రాజమహేంద్రవరం చేరుకుంటారు. 11 గంటల నుంచి 12 గంటల వరకు యూనివర్సల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 12 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రాజమహేంద్రవరం వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్య కళాశాల నిర్మాణాలు, ఆసుపత్రిలోని వసతులను పరిశీలిస్తారన్నారు. అనంతరం వైద్యాధికారులతో సమీక్ష సమావేశన్ని నిర్వహిస్తారు. 2 గంటలకు రాజమహేంద్రవరం లో బయలు దేరి మధ్యాహ్నం 3 గంటల వరకు స్థానికంగా ఏర్పాటు చేరిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు మధురపూడి విమానాశ్రమం చేరుకొని అక్కడ నుంచి విమానంలో బెంగుళూరు వెళతారు.

## ముగిసిన మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ గేమ్స్

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండల కేంద్రము లో గల బాలుర ఉన్నత పాఠశాల ఆవరణ లో గత మూడురోజులుగా జరుగుచున్న మండల స్థాయి స్కూల్ గేమ్స్ శుక్రవారము ముగిసినట్లు మండల ఎస్.జి.ఎఫ్ కన్వినర్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఆటపోటీలలో అత్యధిక ప్రతిభ కనబరచి రెట్టింపైంది ఉత్సాహంతో ఆటల్లో పాల్గొన్నారని ఆయన అన్నారు. గురుశుక్రవారాలు రెండురోజులు పట్టణంలో గల విస్ డమ్ స్కూల్, వివేకవర్ధిని స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, విశ్వశాంతి స్కూల్ ల పక్షాన క్రీడల్లో పాల్గొన్న సుమారుగా వెయ్యిమంది విద్యార్థులకు భోజన వ్యవస్థ ఏర్పాటు చేసిన విజ్ డమ్ స్కూల్ అధినేత ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డిని, వివేకవర్ధిని ప్రిన్సిపాల్ కైవారం సత్యం గౌడ్ ను, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం పక్షాన ఆత్రం తుకారాం ను, విశ్వశాంతి స్కూల్ పక్షాన గట్టుపెల్లి మహేష్ కుమార్ లను ఘనంగా శాలువాలతో సత్కరించారు, నీటి వ్యవస్థ ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్, పి.ఆర్.టి.యు రాయికల్ మండలం శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భోజన వ్యవస్థ కు, అన్ని రకాల సహకరించిన ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి



వేల్పుల స్వామి యాదవ్ కు, పి.ఆర్.టి.యు రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్ కు, టి.పి.యు.ఎస్. జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు మహేశ్వర శర్మల కు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ కు , నోడల్ ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు కు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిడి, పిఈటీ లు పారిపెల్లి గంగాధర్, కోల రాజ్ గోపాల్, సుజాత, కిషోర్, నూకల గంగాధర్, చిటేటి ప్రతాప్ రెడ్డి, రవీస్, ఎల్లాల దేవేందర్ రెడ్డి, తుకారాం, రాజెందర్, సత్య, భూమేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

## షీ టీమ్స్ ఏ హెచ్ టి యుకార్యాలయాల్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 13) పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మారిన జిల్లా షీ టీమ్స్ ఏ హెచ్ టి యు(యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) విభాగాలు మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టీజీ డబ్ల్యూ ఎస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చిన షీ టీమ్స్ ఏ హెచ్ టి యు కార్యాలయాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు.మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బ్లాక్మెయిలింగ్ ఇతర ఇబ్బందులు ఎదుర్కనే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి తల్లీదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాలికలకు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్‌ను సంప్రదించాలని తెలియజేసారు. జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో రైల్వేస్టేషన్, బస్టాండ్లు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధించడం జరుగుతుందని అన్నారు. ఏ హెచ్ టి యు మానవ అక్రమ రవాణాను నివారించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం.మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం, వారితో వెట్టిచాకిరీ చేయించడం, వ్యభిచారంలోకి లాగడం,బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా జిల్లాలో ఏ హెచ్ టి యు పని చేస్తుందని తెలిపారు. ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.మఫ్టీ దుస్తులలో సంచారిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏ హెచ్ టి యు షీ టీం సిబ్బంది తిరుగుతుంటారని తెలిపారు.ఈ సంవత్సర కాలంలో షీ టీం ఏ హెచ్ టి యు బృందాలు కలిసి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 47కు పైగా కేసులు,47 పెట్టీ కేసులు(రెడ్ హ్యాండెడ్),92 అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్ 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్, సైబర్ క్రైమ్స్ సీఐ జితేందర్,ఆర్ఐలు సుధాకర్,రవి,లాల్ బాబు,కృష్ణారావు షీ టీమ్స్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఆర్ఎస్సై రమాదేవి ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## గణపతి స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన వాల్మీకి బోయ మళ్ళ నరసింహారావు లక్ష్మీ

ముదిగొండ మండలం సెప్టెంబర్ 13 వాయిస్ టుడే: ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గణపతి మాలధారులకు.వాల్మీకి బోయ మళ్ళ నరసింహారావు లక్ష్మీ దంపతులు తమ స్వగృహంలో స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. ముందుగా వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు..అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించి వడ్డించారు ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలధారణ స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యముగా భావిస్తున్నానని వాల్మీకి బోయ మళ్ళ నరసింహారావు లక్ష్మీ అన్నారు. అనంతరం స్వాములు మాట్లాడుతూ మాల ధారణ స్వాములకు పవిత్రంగా భోజనం వండి వడ్డించడం అభినందనీయమన్నారు. మాల ధారణ స్వాములకు చేసే అన్నదానం ఎంతో సత్ఫలితాలనిస్తుందన్నారు. గణపతి మాలలు సమాజంలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు హిందూ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. గణపతి స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గణపతిని వేడుకున్నట్లు తెలిపారు.



## సిపిఎం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి పార్టీ షాద్ నగర్ కమిటీ సంతాపం ప్రకటిస్తున్నది

### షాద్ నగర్ ముఖ్య కూడలిలో వద్ద ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

వాయిస్ టుడే /షాద్ నగర్ /సెప్టెంబర్ 13 షాద్ నగర్ :సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతికి సంతాపని ప్రకటించింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ షాద్నగర్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణం ముఖ్య కూడలిలో ఆయన పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించినట్టు సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాయక్ తెలిపారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రాజు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల నుండి విద్యార్థి సమస్యల పైన ఢిల్లీ జేఎన్యు యూనివర్సిటీలో ఎన్నో ఉద్యమాలు చేస్తూ, ఎమర్జెన్సీ టైములో అరెస్టయి జైలుకు వెళ్ళి, ఇందిరా గాంధీతో యూనివర్సిటీ సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి, ఢిల్లీ నెహ్రూ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షునిగా పని చేసి నేడు, దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాల్లో, యూపీఏ వన్ కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలకంగా పని చేసిన,పక్కనే ఉన్న నేపాల్ లో కమ్యూనిస్టు పార్టీలో సమస్యలు వస్తే నేపాల్ కమ్యూనిస్టు పార్టీ నాయకులతో మాట్లాడి అక్కడ కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ఏర్పాటులో ఎంతో కృషి చేసి, నేడు దేశంలో కార్మికుల చట్టాలపై రైతు హక్కులకై కార్మికుల సమస్యలపై సమాచార చట్టం ఉపాధి హామీ చట్టం ఏర్పాట్లు ఎంతో కృషి చేసి దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు ముఖ్యంగా కమ్యూనిస్టు ఉద్యమాన్ని స్థాపించడంలో తన పాత్ర ఎంత ఉందని ఆయన అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి చనిపోయే వరకు వామపక్ష భావాలతోనే నడిచారు. ప్రజా ఉద్యమాల్లో పార్లమెంటరీ ఉద్యమాల్లో ఆయన ఎప్పుడు ప్రజల పక్షామే వహించారు. కార్మిక కర్షక ఉద్యమాల వానిని వినిపించి అనేకసార్లు ఉత్తమ పార్లమెంటేరియన్ గా నిలిచారు. పేద ప్రజల ఐక్యత కోసం కుల,మత వైశ్యామ్యాలు లేని భారత సమాజం కోసం కృషి చేశారు. వారి మృతి సిపిఐఎం పార్టీకి, భారత ప్రజానీకానికి తీరనిలోటు. సిపిఎం పార్టీ కార్యకర్తలు అంతా ఆశయ సాధన కోసం కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు కుర్మయ్య. లక్ష్మి చంద్రమౌళి. జనార్ధన్ .ఈశ్వర్ నాయక్ .కావాలి రాజు .మీది పేట రాజశేఖర్ .శ్రీకాంత్ ముఖిత్. కృష్ణ నర్సింలు. హరికృష్ణ. కృష్ణయ్య. బాలయ్య. వెంకటయ్య. భుజంగారెడ్డి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తిదాయకం



సీపీఐ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తిదాయకం అని సీపీఐ పట్టాణ నాయకులు సాధనపల్లి సతీష్ అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఐ డివిజన్ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట సదస్సు, ఏఐటీయూసీ డివిజన్ నాయకులు బల్ల సాయికుమార్ మొదటి వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ నాయకులు సాధన పల్లి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో తెలంగాణ ప్రజలకు 10,000 ఎకరాలను పంచినటువంటి ఘనత సిపిఐ పార్టీ కి చెందుతుందని అన్నారు. అదేవిధంగా దున్నేవాడిదే భూమిని నినాదాన్ని ఇస్తుంది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టు నాయకులు ప్రజలు అసలు భాష అన్నారు. మరి పోరాట స్ఫూర్తితో తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ రాజప్రజల కోసం అనేక భూ పోరాటాలు చేసి భూములను పేద ప్రజలకు పంచన చరిత్ర సిపిఐ కి మాత్రమే ఉంది అన్నారు. అదేవిధంగా నైజాంకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమించింది అన్నారు. అదేవిధంగా ఏఐటిసి నాయకులు బల్ల సాయికుమార్ డివిజన్లో కార్మిక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని కార్మిక రంగ సమస్యల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తిని సాయికుమార్ మొదటి వర్ధంతి సందర్భంగా సిపిఐ పట్టణ నాయకులు ఏ టి సి నాయకులు ఘనమైన నివాళులర్పించి సాయికుమార్ ఆశయ సాధన కోసం పోరాటాలు చేస్తామని అన్నారు తెలంగాణ రైతన్న సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మద్రాచలం డివిజన్లో సిపిఐ లో పనిచేసి మరణించినటువంటి ప్రతి నాయకులు కార్యకర్తలు ఆశయ సాధన కోసం సిపిఐ పోరాటాలు ముందుకు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు ఏఐటిసి నాయకులు పితాని మనసే, చిట్టిపోతుల కృష్ణయ్య కంభం మెట్టు శ్రీనివాస్. కవిటపూ మహేష్, నార పొంగు ఏసు పాల్గొన్నారు.



## ఏజెన్సీలో భూపతి రావు సేవలు మరువలేనివి!

### నివాళులు అర్పించిన ఎంఎల్ఏ తెల్లం

భద్రాచలం, సెప్టెంబర్ 13 (వాయిస్ టు డే ) పాలేరు మాజీ ఎమ్మెల్యే, కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు భీమపాక భూపతి రావు భద్రాచలం ఏజెన్సీ లో ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. శుక్రవారం భూపతిరావు వర్ధంతి సభ నిర్వహించి పలువురు ఘనం గా నివాళులు అర్పించారు. భూపతిరావు చిత్రపటానికి ఎంఎల్ఏ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం ప్రాంతం లో కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు గా భూపతిరావు పేద ప్రజల సమస్యల పై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. గిరిజన ప్రజల కోసం భూపతి రావు జీవితాంతం పనిచేశారని ఎంఎల్ఏ తెల్లం పేర్కొన్నారు. తాను నమ్మిన కమ్యూనిస్ట్ సిద్ధాంతం కోసం జీవితాంతం కట్టుబడి ఉన్న గొప్ప నాయకుడు భూపాతిరావు అని ఎంఎల్ఏ కొనియాడారు. ఈ ప్రాంతం నుండి వెళ్లి పాలేరు లో సీపీఐ పార్టీ తరపున పోటీ చేసి ఎంఎల్ఏ గా గెలవడం అంటే భూపతిరావు గొప్పతనాన్ని తెలియజేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి రావు కుటుంబ సభ్యులు తో పాటు స్థానిక న్యాయవాదులు రావి రామ్మోహన్ రావు, పడిసిరి శ్రీనివాస్, పేరాల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నాయకులు ఎస్కే అజీమ్, రమావజ్జుల రవికుమార్, భూపతిరావు సన్నిహితులు దుద్దుకూరి హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.




## ఉమ్మడి జిల్లా ఉత్తమ స్కూల్‌గా సెయింట్ గాబ్రియేల్

### అవార్డు ప్రధానం చేసిన ఢిల్లీ సీ ఫోర్ స్కూల్ ర్యాంకింగ్ సంస్థ

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ స్కూల్ గా మరియు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 28వ ఉత్తమ స్కూల్ గా కాజీపేట సెయింట్ గాబ్రియేల్ స్కూల్ ఎంపికైందని ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోనీ పోలిశెట్టి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల సీ ఫోర్ స్కూల్ ర్యాంకింగ్ కమిటీ ఢిల్లీ వారు గాబ్రియల్ స్కూల్ ను సందర్శించి స్కూల్ ఎడ్యుకేషన్, పరిసర ప్రాంతాలు మరియు స్కూల్ ప్రాముఖ్యతను పరిశీలించి వెళ్లారు. ఈ మేరకు సీ ఫోర్ స్కూల్ ర్యాంకింగ్ -2024 అవార్డుకు ఎంపిక చేసినట్టు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ మేరకు ఈనెల 11వ తేదీన ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో సీ ఫోర్ స్కూల్ ర్యాంకింగ్స్ డైరెక్టర్ పలేటి, డైరెక్టర్ ఆఫ్ బ్రెయిన్ ఫీడ్ మేగజైన్ బ్రహ్మ చేతుల మీదుగా గాబ్రియల్ స్కూల్ ప్రిన్సిపల్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆంటోని మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో 70 ఏళ్ల చరిత్ర గల గాబ్రియల్ స్కూల్ కు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు రావడానికి స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల కృషి చాలా గొప్పదని అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇంకా మంచి నాణ్యతగల విద్యను అందించేందుకు కృషి చేస్తామని ప్రిన్సిపల్ ఆంటోనీ పోలిశెట్టి తెలియజేశారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి లేని లోటు పూడ్చలేనిది: చక్రపాణి

## సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: రాజ్యాంగానికి, లౌకిక విలువలకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచిఉన్న నేపథ్యంలో భారత రాజకీయాలలో కామ్రేడ్ సీతారాం ఏచూరి లేని లోటు పూడ్చలేనిది అని జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి తెలిపారు. సీపీఐ(ఎం) జాతీయ ప్రధానకార్యదర్శి దివంగత ఏచూరి కి సంతాప సూచికగా శుక్రవారం సాయంత్రం హనుమకొండ చౌరస్తాలో ఏచూరి కి సంతాప సూచికగా హనుమకొండ చౌరస్తా నుండి అశోక జంక్షన్ వరకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారాంపెల్లి వాసుదేవారెడ్డి లు మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూత కమ్యూనిస్టు లోకానికి తీరని లోటు అని అన్నారు. వామపక్ష విద్యార్థి ఉద్యమ నేతగా మార్క్సిస్టు భావాలను అలవరచుకున్న ఆయన తుదిశ్వాస విడిచే వరకు ప్రజా పోరాటాల్లో నిమగ్నమయ్యారన్నారు. భారత విప్లవ రాజకీయాల్లో ఆయనోక స్థితప్రజ్ఞుడు.. నిత్యం ప్రజాసమస్యలపై గళమెత్తే ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తపరిచారు. మరణించిన తర్వాత కూడా ఆయన దేహాన్ని వైద్య విద్యార్థుల బోధన, పరిశోధనల కోసం ముందే సీతారాం చేసుకున్నారని తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర పార్టీ నాయకత్వ బృందంలో భాగంగా ప్రతిసారీ పలు అంశాలపై పార్టీ రాజకీయ వైఖరులను రూపొందించడంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. సైద్ధాంతిక విభాగంలో సీతారాం ఏచూరి విశిష్టమైన పాత్ర పోషించారని, సోషలిజానికి ఎదురుదెబ్బలు తగలడంతో పార్టీ సైద్ధాంతిక వైఖరులను రూపొందించిన 14వ మహాసభల్లో నిర్దిష్టమైన సైద్ధాంతిక అంశాలపై పార్టీ ఒక తీర్మానాన్ని ఆమోదించిందని వారు చెప్పారు. ఈ తీర్మానాన్ని కామ్రేడ్ సీతారాం ఏచూరి రూపొందించి మహాసభ ముందుంచారు, ఆ తర్వాత 2012లో పార్టీ 20వ మహాసభల్లో సైద్ధాంతిక వైఖరులను సవరించిన తీర్మానాన్ని మొదటగా బలపరిచింది కూడా ఏచూరే అని అన్నారు. 2005 సంవత్సరం నుండి 2012 వరకు రాజ్య సభ సభ్యుడిగా ఉన్న సీతారాం కు ఉత్తమ పార్లమెంటేరియన్ గా సేవలందించారని, రాజ్యసభ లో ఆయన మాట్లాడుతుంటే సభ్యులందరు ఆయన ఉపన్యాసాన్ని ఆలకించేవారని.. ఎంపీ లు నేడు పత్రికల్లో పేర్కొన్న విషయాన్ని చక్రపాణి గుర్తు చేసారు. దోపిడీ రహిత సమాజం కోసం ఉద్యమించడమే ఆయనకు నిజమైన నివాళులు అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, రాములు, తిరుపతి, దీప, జిల్లా నాయకులు ఉప్పలయ్య, వంకుడోతూ వీరన్న, మంద సంపత్, భాను నాయక్, గాదె రమేష్, కిషోర్, ప్రతాప్, కుమారస్వామి, కారు ఉపేందర్, కుక్కముడి రవీందర్, రమాదేవి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 14 సెప్టెంబరు 2024



## జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 13 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు ప్రతి మండలంలో ఎక్కడికి అక్కడ అరెస్టులు చేశారు నియోజకవర్గ సమన్వయకర్త రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సరికాదని ఎక్కడికి అక్కడ హౌస్ అరెస్టులు చేయడానికి ఖండిస్తున్నట్లు తెలిపారు రాష్ట్రంలో పోలీసుల రాజ్యం కొనసాగుతుందని ఎమ్మెల్సీపాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తమ నాయకుడిని పరామర్శించడానికి వెళ్తున్న తమను ఇలా అక్రమంగా అరెస్టు చేయడం అనేది చట్ట విరుద్ధమని పోలీసు వారు వెంటనే విడుదల చేసి తమని పంపించాలని కోరారు. రేవంత్ రెడ్డి రాజ్యంలో రౌడీ పాలన నడుస్తుందని ఇప్పటికైనా ప్రజలు మేల్కొని మరో ఉద్యమాన్ని శ్రీకారం చుట్టాలని కోరారు ఈ సందర్భంగా లోలం సుందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క బి ఆర్ ఎస్ కార్యకర్త మనోధైర్యం తో ముందుకు వెళ్లాలని ప్రజాపాలన పైన ప్రజా వ్యవస్థ పైన ప్రశ్నిస్తూనే పార్టీని బలోపేతం చేయాలని అన్నారు



## ప్రశాంతంగా ముగిసిన గణేష్ శోభయాత్ర

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 13: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని బోరిగం గ్రామంలో హనుమాన్ గణేష్ మండలి సభ్యులు డీజే లేకుండా భక్తి భజన పాటలతో గణేష్ నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డి.ఎస్.పి గంగారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామాల సంప్రదాయాలను ఉట్టిపడేలా నిమజ్జనాన్ని నిర్వహించాలని కోరారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా చిన్ని గణపయ్యను పల్లకిలో కూర్చోబెట్టి భక్తి పరవశ్యంలో ఊరేగింపు జరిగింది. హనుమాన్ మందిరంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా డిఎస్పి ఏ గంగారెడ్డి ప్రారంభించారు. డిఎస్పి గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సాంస్కృతి సాంప్రదాయాలకు విలువనిస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనాన్ని నిర్వహించాలని సూచించారు. ఇతర గ్రామాలు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సారంగపూర్ సబ్ ఇన్స్పెక్టర్ చల్ల శ్రీకాంత్,పిఏసిఎస్ చైర్మన్ ఏ మాణిక్ రెడ్డి మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు గణేష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో నేలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తా: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 13 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఖానాపూర్ మండలంలోని ఇప్పమాడ, తుమ్మగూడా, రంగపేట్, కొమరం భీం నగర్, సోమర్ పేట్, సోమర్ పేట్ తండా, తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు.ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని,ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు.గ్రామాలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమత్తులు చేయిస్తానన్నారు. సాంకేతిక లోపాలతో రుణమాఫీ కాలేదని రైతులు ఆందోళన చెందొద్దని, ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని గ్రామాల అభివృద్ధికి పెద్దపిట వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా సీనియర్ నేత కూన వెంకటేష్ గౌడ్ మృతి



బేగంపేట: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూన వెంకటేష్ గౌడ్(67) శుక్రవారం రాత్రి మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. గతంలో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా, సికింద్రాబాద్, సనత్‌నగర్ నియోజకవర్గాల నుంచి తెదేపా అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెదేపా బీసీ సెల్ అధ్యక్షుడిగా పని చేశారు. ఆ తరువాత ఆయన భారాసలో చేరారు. ఇటీవల తిరిగి తెదేపాలోకి వచ్చారు. కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటి వద్దనే ఉంటున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కూన వెంకటేష్ గౌడ్ అంత్యక్రియలు ఆయన స్వస్థలం గాజులరామారంలో శనివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# వరంగల్‌కు అన్యాయంచేసిన కేంద్రప్రభుత్వం

**వరంగల్ నగరాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది**

**వరంగల్ నిట్ ను టెక్నీకల్, రీసెర్చ్ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తా**

**రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు**

**సిఐఐ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కావ్య**




వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: కేంద్ర ప్రభుత్వం వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్ కు తరలించి వరంగల్ కు అన్యాయం చేసిందని అన్నారు. వరంగల్‌లో ఇటీవల రైల్వే ప్రాజెక్టులు ప్రాంతీయ కనెక్టివిటీ మరియు మౌలిక సదుపాయాలను గణనీయంగా పెంచడంతో పాటు, కొత్త రైలు మార్గాలు మరియు స్టేషన్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. నిట్ వరంగల్ లో నిర్వహించిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఇంటరాక్టివ్ (సిఐఐ) కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధే ధ్యేయమని అన్నారు.

వరంగల్ నగరాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత రెండో అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ పై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రణాళికలున్నాయని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధతో నగరాభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అన్ని వనరులు సమృద్ధిగా ఉన్న వరంగల్ జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. జిల్లాలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా సంస్కరణలు మరియు ఆరోగ్య సంరక్షణ మెరుగుదలలు వంటి కీలకమైన రంగాలపై దృష్టి కేంద్రీకరించినట్లు పేర్కొన్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా వరంగల్ అభివృద్ధి చెదుతుందని, ఇటీవల స్మార్ట్ సిటీలో గడువును సైతం ప్రత్యేక శ్రద్ధతో పొడిగించడం జరిగిందని అన్నారు. అభివృద్ధి చెందుతున్న వరంగల్ జిల్లాలో విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంపొందించే విధంగా పరిశ్రమలు నెలకొల్పితే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేసారు. కేంద్రం నుండి అధిక నిధులు తీసుకువచ్చి వరంగల్ నిట్ ను టెక్నీకల్ మరియు రీసెర్చ్ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేసిందన్నారు. రైతు రుణమాఫీ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. మహిళల ఆరోగ్యం, భద్రత మరియు ఆర్థిక సాధికారతను పెంపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను ప్రారంభించిందన్నారు. చారిత్రక నగరంగా ఖ్యాతి గడించిన వరంగల్ ఐటీ హబ్‌గా మారుతోందన్నారు. తెలంగాణలో పర్యాటకాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలో చారిత్రక, వారసత్వ సంపద, పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి పరిస్తే జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అందుకు కృషి చేస్తానని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐఐ తెలంగాణ డైరెక్టర్ షేక్ సముద్దిన్, సిఐఐ తెలంగాణ చైర్మన్ సాయి డి ప్రసాద్, ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విద్యాధర్ సుబుద్ధి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వీరాంజనేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం

### అన్నదాన దాత సుంకరి శిరీష రాజేష్

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 14 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 18వ వార్డులో శ్రీ వీరాంజనేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అనగా 13 -09-2024 రోజున భక్తులందరికీ సుంకరి శిరీష రాజేష్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నదానానికి అనేకమంది భక్తులు విచ్చేసి అన్నదాన వితరణ స్వీకరించారు ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు అంతేకాకుండా ఇంకా ఎవరైనా అన్నదాన దాతలు ఉంటే ముందుకు వస్తే అన్నదాన వితరణ కార్యక్రమం చేపడతామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు అన్నదాన వితరణ కార్యక్రమం ముగిసిన తర్వాత మహిళల ఆధ్వర్యంలో కోలలతో ఆటపాటలు నృత్యాలు డాన్సులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ కమిటీ సభ్యులు మారుపాక మల్లేష్ మారుపాక సది మారుపాక మహేందర్ రాగుల పోచయ్య ఎలకంటి రవీందర్ మారుపాక కనకయ్య మేడిపల్లి సంపత్ జిల్లా శ్యామ్ సుంకరి రాజేష్ కేశవని శ్రీకాంత్ మారుపాక వెంకటేష్ మారుపాక రాజుల శ్రీకాంత్ బోయిన మల్లేశం రాగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాక్ బిజెపి వ్యతిరేకం కాదు

### ముధోల్ నియోజకవర్గం శాసనసభ సభ్యుడు పవర్ రామారావు పటేల్



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 13: నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రా ప్రాజెక్టుపై బీజేపీ వ్యతిరేకం లేదని ముధోల్ నియోజకవర్గం శాసనసభ సభ్యుడు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ తెలిపారు .అయితే పక్షపాత ధోరణి వహిస్తే బిజెపి నిరసనకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు చెరువుల అక్రమాలపై శిక్షలు విధించాలని పేదలకు రేషన్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. బైంసాలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో శాసనసభ సభ్యుడు మాట్లాడుతూ హైడ్రా ప్రాజెక్టు పై బిజెపి వ్యతిరేకం లేదని స్పష్టం చేశారు కానీ రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి వహిస్తే బిజెపి నిరసన కార్యక్రమాలను చేపడుతుందని.హెచ్చరించారు పేదలకు అన్యాయం జరిగేలా చూస్తే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు చేపడుతామని చెరువుల అక్రమాలపై తప్పు చేసిన వారిని శిక్షించాలని ప్రభుత్వం పై బాధ్యత ఉందని పేర్కొన్నారు.పేదలకు పరిహారం అందించడమే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చారు.పేదలకు బియ్యం అందించడానికి కేంద్రం సిద్ధంగా ఉందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా అన్యాయం చేసిందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదాద్రి కొండపై శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం సందర్భంగా శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ అర్చకులు నిర్వహించారు.స్వామివారిని మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ సేవను తిలకించేందుకు భక్తులు తరలి వచ్చారు.అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు..

## నేటితరం వైద్యులకు విజయేందర్ రావు ఆదర్శం

### విజయేందర్ రావు ఆశయాల సాధనకు కృషి చేయాలి

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : నేటితరం వైద్యులకు విజయేందర్ రావు ఆదర్శమని, ధనార్జనకు కాకుండా వైద్య వృత్తిని ప్రజా సేవగా మలుచుకున్న మహోన్నతవ్యక్తి అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప, సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడారు. నగరాలకు, పెద్ద పట్టణాలకే పరిమితమై వైద్య వృత్తిని వ్యాపారంగా మార్చుకుంటున్న పరిస్థితిలో అందుకు బిన్నంగా కొత్తగూడెం పట్టణంలో వైద్యశాలను ప్రారంభించి పట్టణ ప్రజలకే కాకుండా మారుమూల ఏజెన్సీ ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజా వైద్యుడిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. రోటరీ క్లబ్ భాద్యుడిగా విధులు నిర్వహించి పేదలకు విద్య, వైద్యం, గ్రామీణప్రతాల ప్రజలకు మౌలికవసతులు కల్పించారని అన్నారు. ప్రజాసేవకు అంకితమై పనిచేసేవారు అరుదుగా ఉంటారని అలాంటివారిలో విజయేందర్ రావు ప్రముఖుడని అన్నారు. ఆయన ఆశయాలకు ముందుకు తీసుకెళ్లేందుకు వైద్యులు, పట్టణ ప్రముఖులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, పలువురు వైద్యులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ రూపంలో రాములోరి దర్శనం

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారు శుక్రవారం స్వర్ణ కవచాలంకారంలో దర్శనమిచ్చారు. ఈ రూపంలో ఉన్న అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడికి అర్చకులు సుప్రభాతం పలికారు. క్షేత్ర విశిష్టతను ప్రవచనం చేసి వైష్ణవ సంప్రదాయంలో విష్వక్సేన పూజ పుణ్యాహవాచనం నిర్వహించారు. సీతమ్మకు యోక్త్రధారణ, రామయ్యకు యజ్ఞోపవీత ధారణ చేశారు. మాంగల్యధారణ, తలంబ్రాలవేడుక భక్తిశ్రద్ధలతో సాగాయి.శనివారం బంగారు తులసీ దళార్చన ఉంటుంది. ఇదే రోజున సర్వ ఏకాదశిని పురస్కరించుకుని పవళింపుసేవ ఉండదు.

అక్టోబరులో విజయ దశమి ఉత్సవాలు.. ఆలయంలో విజయ దశమి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని ఈఓ రమాదేవి ఆదేశించారు. అశ్వయుజ మాసంలో నిర్వహించే ఉత్సవాల వివరాలను శుక్రవారం వెల్లడించారు. అక్టోబరు 4 నుంచి 12 వరకు రోజుకో రూపంలో అమ్మవారు దర్శనం ఉంటుంది. 4న ఆదిలక్ష్మి అలంకారం, 5న సంతానలక్ష్మి, 6న గజలక్ష్మి, 7న ధనలక్ష్మి, 8న ధాన్యలక్ష్మి, 9న విజయలక్ష్మి, 10న ఐశ్వర్యలక్ష్మి, 11న వీరలక్ష్మి, 12న మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారి దర్శనం ఉంటుంది. రామాయణ పారాయణంతోపాటు దసరా రోజున మహా పట్టాభిషేకం, శ్రీరామ లీలా మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. అదేరోజు శమీ పూజ సంప్రదాయబద్ధంగా సాగుతుంది. 17న అశ్వయుజ పౌర్ణమి సందర్భంగా శబరిమాత ఉత్సవాన్ని గిరిజన సంప్రదాయంలో కొనసాగిస్తారు. అదే రోజున వాల్మీకి మహర్షి జయంతినీ నిర్వహిస్తారు.

**అన్నదానానికి రూ.లక్ష విరాళం:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని విజయవాడలోని భారతినగర్‌కు చెందిన ఉన్నం మురళీకృష్ణ అనే భక్తుడు శుక్రవారం కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. అన్నదానం నిమిత్తం రూ.లక్ష విరాళాన్ని ఆలయ పీఆర్వో సాయిబాబా ద్వారా రాములవారి ఖాతాకు జమ చేశారు.